RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 249 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: సోమవారం 13-04-2026 పేజీలు : 12 వెల: 1-00

## అత్తాపూర్‌లో భారీ అగ్ని ప్రమాదం



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లి సర్వారెడ్డి కాలనీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. డెకరేషన్ సామగ్రి గోదాములో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాములో ప్లాస్టిక్ డెకరేషన్ వస్తువులు, ఫ్లెక్సీలు ఉండటంతో మిగతా 2లో..



# ప్రముఖ గాయని ఆశా భోంస్లే ఇకలేరు

**ముంబయి, ఏప్రిల్ 12:** పముఖ గాయని ఆశా భోంస్లే (92)ఇకలేరు. ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆమె కుమారుడు ఆనంద్ బోంస్లే ఈ విషయాన్ని ధ్రువీకరించారు. తన తల్లి అంత్యక్రియలు సోమవారం సాయంత్రం ముంబయిలోని శివాజీ పార్క్‌లో నిర్వహిస్తామని తెలిపారు. ఛాతీలో ఇన్ఫెక్షన్ సోకడంతో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడగా ఆశా భోంస్లేను కుటుంబ సభ్యులు శనివారం రాత్రి ఆస్పత్రిలో మిగతా 2లో..

## ఇంటర్ ఫలితాల్లో విడుదల

బాలికలదే పైచేయి..



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఈ ఫలితాలను విడుదల చేశారు. ప్రథమ ఇంటర్‌లో 66.2 శాతం, ద్వితీయ ఇంటర్‌లో 70.58 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వెల్లడించారు. ఈ ఫలితాల్లో ఈసారి కూడా బాలికలే పైచేయి సాధించారు. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 4,89,123 మంది విద్యార్థులు హాజరు కాగా.. 3,23,807 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికల్లో ఉత్తీర్ణత శాతం 74.4 కాగా.. బాలురు ఉత్తీర్ణత శాతం 57.69గా ఉంది. ద్వితీయ ఇంటర్ పరీక్షలకు మొత్తంగా 5,07,948 మంది విద్యార్థులు హాజరు కాగా.. 3,58,490 మంది (70.34శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలికల ఉత్తీర్ణత శాతం 78.65గా ఉండగా.. బాలుర ఉత్తీర్ణత 62.50 శాతంగా నమోదైంది. ప్రథమ ఇంటర్‌లో 66.20 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. జనరల్‌లో 66.94% మంది, ఒకేషనల్‌లో 59.30% మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 75.34శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. జనరల్‌లో 75.61%, ఒకేషనల్‌లో 72.71%గా ఉంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం బాగానే ఉంది. బీసీ వెల్ఫేర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 86శాతం మిగతా 2లో..

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై ప్రభుత్వం శరవేగంగా చర్యలు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై తమ ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపట్టిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (వీఊఅఊర్‌వతీ ఖ్ఞుఎ ఖబమ్ఞతీ =వససఎ) వ్యాఖ్యానించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈరోజు(ఆదివారం) తెలంగాణ సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీలపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ మిగతా 2లో..

# ఈ సారి వర్షాలు తక్కువే


జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ కేంద్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అయితే అంతగా వర్షాలు మాత్రం పడవని వాతావరణ సంస్థ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన ఎల్-నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది. 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించింది.



2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం ఉండొచ్చని అంచనా వేసింది. జూన్- సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014-15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే మిగతా 2లో..


## జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** దక్షిణ కశ్మీర్‌లో 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఏటా వైభవంగా నిర్వహించే యాత్ర తేదీలు ఖరారయ్యాయి. జులై 3 నుంచి ఇది ప్రారంభం కానుంది. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆదివారం ఈ మేరకు ప్రకటించారు. 57 రోజుల పాటు కొనసాగే ఈ యాత్ర.. ఆగస్టు 28న ముగుస్తుందన్నారు. యాత్ర చేపట్టాలనుకునే భక్తులు ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్స్ చేసుకోవచ్చన్నారు. జమ్మూకశ్మీర్ బ్యాంకు, ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఎస్ బ్యాంకులకు దేశవ్యాప్తంగా ఉన్న 554 శాఖల్లో దరఖాస్తుదారులు ముందస్తు నమోదులు చేసుకోవచ్చని వెల్లడించారు. ఇక బోర్డు నిబంధనల ప్రకారం.. పదమూడేళ్లలోపు వయసున్న పిల్లలను, 70 ఏళ్లకు పైబడిన వృద్ధులను ఈ యాత్రకు అనుమతించరు.

## మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక

కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ పార్లమెంట్‌లో బిల్లుకు మద్దతివ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించే పార్టీలకు మహిళలు బుద్ధి చెబుతారన్నారు. మహిళలకు చట్టసభలో రాజకీయ రిజర్వేషన్లు దశాబ్దాల నాటి కల అని, మహిళా రిజర్వేషన్ బిల్లుతో 33 శాతం మిగతా 2లో..

# ఆమె పాటలు మధుర జ్ఞాపకాలు..

ఆశా భోంస్లేకు ప్రముఖుల సంతాపం




**ముంబయి, ఏప్రిల్ 12:** ప్రముఖ గాయని ఆశా భోంస్లే (92) ఆదివారం కన్నుమూశారు. ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. 'ఆశా భోంస్లే మరణ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యాను. దశాబ్దాల పాటు సాగిన ఆమె సంగీత ప్రస్థానం.. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానుల హృదయాలను గెలుచుకుంది. ఆమె కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. ఆశా భోంస్లే జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం. ఆమె పాటలు ప్రజల జీవితాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయి' - ప్రధాని నరేంద్ర మోదీ

ఆశా భోంస్లే మరణ వార్త విని బాధపడ్డా. ఆమె ఓ దిగ్గజ గాయని. అత్యధిక పాటలు పాడి చరిత్ర సృష్టించారు. దాదాపు ఏడు దశాబ్దాల పాటు మ్యూజిక్ ఇండస్ట్రీకి సేవలందించారు. భారతీయ సంగీత జగత్తులో ఆమె పాటలు తరతరాలపాటు ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. ఆశా కుటుంబానికి, ఆమె అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" - ఏపీ సీఎం చంద్రబాబు

"ప్రముఖ గాయని, జాతీయ పురస్కార గ్రహీత, పద్మ విభూషణ్ ఆశా భోంస్లే లేరన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన విశిష్ట సేవలు, దశాబ్దాల పాటు పలు భాషల్లో ప్రదర్శించిన అపూర్వ ప్రతిభ చిరస్మరణీయం. ఆమె మరణం దేశంలోని సాంస్కృతిక, కళారంగాలకు తీరని లోటు. ఆశా కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి మిగతా 2లో..

## మా నమ్మకాన్ని పొందలేకపోయింది.. అమెరికా వల్లే చర్చలు విఫలం: ఇరాన్



**టెహ్రాన్, ఏప్రిల్ 12:** యుద్ధం ముగింపునకు సంబంధించి అమెరికాతో చర్చలు విఫలం కావడానికి ఆ దేశమే కారణమని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ఘాలిబఫ్ ఆరోపించారు. 21 గంటల పాటు జరిగిన చర్చల సందర్భంగా తమ ప్రతినిధి బృందం సానుకూల ప్రతిపాదనలు అందించిందని చెప్పారు. అయినప్పటికీ.. అమెరికన్లు తమ నమ్మకాన్ని పొందలేకపోయారని 'ఎక్స్' వేదికగా తెలిపారు. అగ్రరాజ్యంతో చర్చలకు ఇరాన్ తరఫున ఘాలిబఫ్‌తోపాటు విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నాయకత్వం వహించిన విషయం తెలిసిందే. "యుద్ధం ముగింపు విషయంలో మాకు సదుద్దేశం, సంకల్పం ఉన్నాయని చర్చలకు ముందే చెప్పాం. కానీ.. గత రెండు యుద్ధాల అనుభవం కారణంగా మాకు అవతలి పక్షంపై నమ్మకం లేకుండా పోయింది. చర్చల సమయంలో మా ప్రతినిధులు దూరదృష్టితో కూడిన కొన్ని ప్రతిపాదనలు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయిలు

## అత్తాపూర్‌లో భారీ అగ్ని ప్రమాదం

మంటలు వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతూ.. గోదాం పక్కనే ఉన్న నివాస గృహానికీ వ్యాపించడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దట్టమైన నల్లటి పొగ కాలనీ మొత్తం వ్యాపించడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆస్తినష్టం భారీగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విడుదల

(జనరల్) ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్‌లో 96శాతంగా ఉంది. ద్వితీయ ఇంటర్‌లో (జనరల్) 90శాతం నమోదు కాగా.. ఒకేషనల్‌లో 98శాతంగా ఉంది. జకీబీవీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 72శాతం, ఒకేషనల్‌లో 86శాతం ఉత్తీర్ణత కాగా.. సెకండ్ ఇయర్‌లో 82శాతం, ఒకేషనల్‌లో 94శాతంగా ఉంది. ప్రైవేటు అన్ ఎయిడెడ్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో (జనరల్) 77శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్‌లో 65శాతంగా ఉంది. ద్వితీయ ఇంటర్‌లో 71శాతం (రెగ్యులర్) ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్‌లో 51శాతంగా ఉంది. సోషల్ వెల్ఫేర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్‌లో ఉత్తీర్ణత శాతం 77.66 కాగా.. ద్వితీయ ఇంటర్‌లో 86.79శాతంగా ఉంది.

**పెరిగిన ఉత్తీర్ణత శాతం.. గత ఐదేళ్ల లెక్కలు ఇలా..**

సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ని కూడా ఇంటర్ బోర్డు ప్రకటించింది. సప్లిమెంటరీ పరీక్షలు త్వరలోనే నిర్వహించనున్నట్లు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా వెల్లడించారు. ఉత్తీర్ణత కాని విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులతో కలిసి తదుపరి విద్యను కొనసాగించేందుకు వీలుగా నెల రోజుల్లోనే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

- ఇంటర్ పరీక్షల రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు ఏప్రిల్ 13 నుంచి 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లింపునకు ఏప్రిల్ 13 నుంచి 20 వరకు అవకాశం ఇచ్చారు.
- మే 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతాయి. రెండు సెషన్లలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు.
- ఇంటర్ అడ్వాన్స్‌డ్ ప్రాక్టికల్ పరీక్షలు మే 22న ప్రారంభమవుతాయి. ఇవి రెండు సెషన్లలో నిర్వహిస్తారు.

## ఈ సారి వర్షాలు తక్కువే

అవకాశం ఉందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రభుత్వం, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై ప్రభుత్వం శరవేగంగా చర్యలు

చేశారు. బ్యారేజీల్లో తీవ్రమైన లోపాలను ఎన్డీఎస్ఏ అధికారులు గుర్తించారని తెలిపారు. 2027 నుంచి 2028 వరకు బ్యారేజీల పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని అన్నారు.ముంబైకి డిజైన్ బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. జపాన్‌కు అత్యున్నత ప్రాధాన్యమని.. 45 రోజుల పరీక్షలు ఉంటాయని తెలిపారు. స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామని.. వారానికి రెండుసార్లు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ అండ్ టీ సహా సంస్థలకు క్యాంపులు రీ యాక్టివేట్ చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షలు సంయుక్తంగా నిర్వహించాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు.

## మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక

రిజర్వేషన్లు కల్పించడం చరిత్రాత్మకమని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు మద్దతివ్వాలని బండి పిలుపునిచ్చారు. “ మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిందే. డీలిమిటేషన్‌తో పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి. తెలంగాణ అసెంబ్లీలో 60 మంది మహిళలకు అవకాశాలు లభిస్తాయి” అని బండి సంజయ్ అన్నారు. ఈ నెల 16 నుంచి 18 వరకు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే 'నారీశక్తి వందన్ అధినియం'బిల్లును ప్రవేశపెట్టనున్నారు. చట్టాన్ని 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలులోకి తెచ్చేలా చర్యలు చేపట్టనున్నారు.

## మా నమ్మకాన్ని పొందలేకపోయింది.. అమెరికా వల్లే చర్చలు విఫలం: ఇరాన్

చేశారు. కానీ.. మా నమ్మకాన్ని చూరగొనడంలో అమెరికా విఫలమైంది. ఇరాన్ ఆలోచన విధానాన్ని, సూత్రాలను బాగా అర్థం చేసుకుంది. ఇప్పుడు మా విశ్వాసాన్ని గెలుచుకోగలదా? లేదా? అనేది ఆ దేశం చేతుల్లో ఉంది. ఇరాన్ అంటే 9 కోట్లమంది ప్రజల సమాహారం. సుప్రీం లీడర్ పిలుపును అనుసరించి.. వారంతా వీధుల్లోకి వచ్చారు. మా ప్రజల హక్కుల సాధనకు సైనిక పోరాటంతోపాటు దౌత్యం కూడా ఓ మార్గమని భావిస్తున్నాం. అదేవిధంగా 40 రోజుల యుద్ధంలో సాధించిన విజయాలను స్థిరం చేసుకునే దిశగా మా ప్రయత్నాలను విరమించుకోం” అని ఘాలిబాఫ్ అన్నారు.

**ఇరాన్‌పై ట్రంప్ తదుపరి అస్త్రం అదేనా..?**

పాకిస్థాన్ వేదికగా ఇరాన్- అమెరికాల మధ్య నిర్వహించిన శాంతి చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. ఇరాన్ తమ షరతులు అంగీకరించని కారణంగా ఎలాంటి ఒప్పందం కుదరలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. అయితే, అమెరికా అర్థం లేని డిమాండ్లు చేసిందని ఇరాన్ ఆరోపించింది.

# ప్రముఖ గాయని ఆశా భోంస్లే ఇకలేరు

(మొదటి పేజీ తరువాయి)

చేర్చారు. మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కారణంగా మరణించినట్లు ఆమెకు చికిత్స అందించిన వైద్యుల్లో ఒకరైన డాక్టర్ ప్రతీప్ సందానీ మీడియాకు తెలిపారు. ఆశా భోంస్లే మృతి పట్ల సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు సోషల్ మీడియాలో సంతాపం ప్రకటిస్తున్నారు. 1933లో మహారాష్ట్రలోని సాంగ్లీలో ఆశా భోంస్లే జన్మించారు. గాయనిగా సుదీర్ఘ ప్రయాణం ఆమెది. ఎన్నో వేల పాటలతో శ్రోతలను అలరించారు. చిత్ర పరిశ్రమకు చేసిన ఎనలేని కృషికిగానూ పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, మహారాష్ట్ర భూషణ్, బంగా బిభూషన్ అవార్డులు ఆమెను వరించాయి. ఆశా సినీ ప్రస్థానం 1943లో మరాఠీ చిత్రం ‘మజాబ్’తో ప్రారంభమైంది. అందులో ‘చలా చలా నవ్ చలా’ పాట పాడారు. 1948లో బాలీవుడ్ దర్శకుడు హంసరాజ్ బహల్ పిలుపుతో ముంబయి వెళ్లారు. 1954లో వచ్చిన ‘బూట్ పాలిష్’లోని పాటలతో ఆశాకు మంచి గుర్తింపు దక్కింది. ‘దమ్ మారో దమ్’, ‘చురా లియా హై తుమ్నే జో దిల్ కో’ తదితర పాటలు సంచలనం సృష్టించాయి.తెలుగు సినిమాల్లో ఆశా భోంస్లే పాడింది తక్కువ పాటలే అయినా దేనికదే ప్రత్యేకం. 80ల నుంచి 2007 వరకూ తెలుగులో పాడారు. ‘ఇది మౌనగీతం’ (పాలు నీళ్లు), ‘సీతాకాలం (ప్రేమకు’ (అశ్వమేధం), ‘ఐసాలకిడీ’ (పవిత్ర బంధం), నాలో ఊహలకు (చందమామ) తదితర పాటలతో ఆమె అలరించారు. తన సోదరి, ప్రముఖ గాయని లతా మంగేష్కర్ వ్యక్తిగత కార్యదర్శి గణపతిరావును పెళ్లి చేసుకున్నారు. కొన్నాళ్లకు విడాకులు తీసుకున్నారు. 1980లో ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్డీ బర్మన్‌ను వివాహమాడారు. 1994లో ఆయన మరణించడంతో.. అప్పటి నుంచి తన ముగ్గురు పిల్లలు, మనవడు, మనవరాలే లోకంగా జీవితం గడిపారు.

# ఆమె పాటలు మధుర జ్ఞాపకాలు..

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు కల్పించడం చరిత్రాత్మకమని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు మద్దతివ్వాలని బండి పిలుపునిచ్చారు. “ మహిళల ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రతీక. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిందే. డీలిమిటేషన్‌తో పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి. తెలంగాణ అసెంబ్లీలో 60 మంది మహిళలకు అవకాశాలు లభిస్తాయి” అని బండి సంజయ్ అన్నారు. ఈ నెల 16 నుంచి 18 వరకూ జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే ‘నారీశక్తి వందన్ అధినియం’బిల్లును ప్రవేశపెట్టనున్నారు. చట్టాన్ని 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలులోకి తెచ్చేలా చర్యలు చేపట్టనున్నారు.

నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా” – తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

“ఆశా భోంస్లే గాత్రం తరతరాల పాటు అనేక రకాల భావోద్వేగాలను పలికిస్తూ, భారతీయ సినిమాకు ప్రత్యేకంగా నిలిచింది. ప్రతి పాటకూ గ్రేస్ తీసుకువచ్చిన ఆమెను ఎప్పుడూ ఆరాధిస్తా. భారతీయ చిత్ర పరిశ్రమ భర్తీ చేయలేని ఓ స్వరాన్ని కోల్పోయింది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా” – చిరంజీవి

‘ఆశా భోంస్లే మరణవార్త విని తీవ్రంగా దుఃఖిస్తున్నా. ఆమె మధురమైన స్వరం దశాబ్దాల పాటు భారతీయ సినిమాకు ప్రాణంగా నిలిచి, లక్షలాది హృదయాలను తాకింది. తరతరాలు నిలిచిపోయే జ్ఞాపకాలను వదిలివెళ్లారు. ప్రేమ, గౌరవంతో ఆమెను ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంటాం. ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి’ – ఎన్టీఆర్

“గొప్ప గాయని ఆశా భోంస్లే మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తరతరాలుగా తన పాటతో ఎంతోమంది హృదయాలను మంత్రముగ్ధులను చేసిన గాయని. ఎన్నో బెంగాలీ పాటలను కూడా ఆమె పాడారు. 2018లో రాష్ట్ర అత్యున్నత పౌర పురస్కారం ‘బంగ బిభూషణ్’ను ఆమెకు ప్రదానం చేశాం. ఆమె కుటుంబం, అభిమానులు, మొత్తం సంగీత పరిశ్రమకు నా సానుభూతి వ్యక్తం చేస్తున్నా” – మమతా బెనర్జీ

‘భారతీయ సంగీత ప్రపంచంలో ఒక గొప్ప కంఠం ఈరోజు మూగబోయింది. ఆమె తన పాటలతో తరతరాలకు ఆనందాన్ని పంచారు. లెక్కలేనన్నీ భావోద్వేగాలను స్పృశించారు. లతా దీదీ తర్వాత సంగీత పరిశ్రమలో ఒక గొప్ప శకానికి మూల స్తంభంలా నిలిచారు. ఆమె మరణంతో నేడు అది కూలిపోయింది’ – శివసేన (ఖదీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే

“ప్రముఖ గాయని ఆశా భోంస్లే కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆశాజీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. సుదీర్ఘ కాలం హిందీతోపాటు మరాఠీ, తెలుగు, బెంగాలీ తదితర భాషల్లో సినీ గీతాలు ఆలపించిన మధుర గాయని ఆమె. పాశ్చాత్య సంగీత శైలి గీతాలను సైతం ఆలపించి ఒక తరం యువతను ఉర్రూతలూగించారు. దమ్ మారో దమ్, ఇన్ ఆంఖో కీ మస్తీ, రాధా కైసే న జలే... లాంటి గీతాలతో సినీ, సంగీతాభిమానులను అలరించారు. తెలుగులో ఆశాజీ పాడిన గీతాలు తక్కువే అయినా హిందీ గీతాలతో తెలుగు రాష్ట్రాల్లో చిరపరిచితమే. ఆశా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” – ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

“ఆశా భోంస్లే గొంతు మూగబోవడం సంగీత ప్రపంచానికి తీరని లోటు. భారతీయ భాషల్లో ఏళ్ల పాటు తన సుమధుర స్వరంతో వీనుల విందైన పాటలు అందించిన లెజెండరీ సింగర్. ఆశాజీ భౌతికంగా మనకు దూరమైనా.. పాట రూపంలో జీవించే ఉంటారు. మహా గాయని మృతి పట్ల నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా” – ఏపీ మంత్రి నారా లోకేశ్

“ఆశా భోంస్లే మరణం కలచివేసింది. ఆమె స్వరం ఎప్పటికీ నిలిచే ఉంటుంది. ఆశా కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా”– అల్లు అర్జున్

“ఆశాజీ మరణం నన్ను బాధించింది. నిశ్శబ్దంగా వీడ్కోలు పలికినా.. ఆమె పాటలు మనతో ఎప్పటికీ ఉండిపోతాయి” –నారా రోహిత్

కమల్‌హాసన్, సంజయ్‌దత్, సన్నీదేవోల్, మనోజ్ బాజ్‌పాయ్, ఏఆర్ రెహమాన్, తమన్, శంకర్ మహదేవ్ తదితరులు ఆశా భోంస్లే మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్, జియో స్టూడియోస్, వైజయంతీ మూవీస్ తదితర నిర్మాణ సంస్థలూ సంతాపం తెలిపాయి.

# పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు.. మూడు లైన్ల విప్ జారీ చేసిన బీజేపీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** ఈనెల 16,17,18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో తమ పార్టీ ఎంపీలకు బీజేపీ మూడు లైన్ల విప్ జారీ చేసింది. ఎంపీలంతా ఈ సమావేశాల సమయంలో తప్పనిసరిగా హాజరుకావాలని ఆ విప్‌లో కోరింది. కేంద్ర మంత్రులతో సహా ఎంపీలంతా ఈ మూడు రోజులు సభలోనే ఉండాలని, ఎలాంటి సెలవులు మంజూరు చేసేదిలేదని, హాజరు కచ్చితంగా ఉండాలని విప్ పేర్కొంది. ఈ ప్రత్యేక సమావేశాల్లో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుపై దృష్టి పెట్టడం, రిజర్వేషన్ అమలు కాలపరిమితికి సంబంధించి కీలక సవరణలు చేసే అవకాశం ఉంది. జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని నారీశక్తి వందన్ అధినయం–2023 చెబుతోంది. అయితే జనగణనలో జాప్యం జరుగుతున్నందున 2011 జనాభా లెక్కల ఆధారంగానే ముందుకు వెళ్లాలని కేంద్రం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. కాగా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్లు అమలయ్యేందుకు పార్టీలకు అతీతంగా అందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపాలని ఎంపీలను ప్రధాని మోదీ కోరారు. ఈ మేరకు పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన లేఖ రాశారు. 16వ తేదీ నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చారిత్రక చర్చ జరుగుతుందని, ఈ ప్రత్యేక సమావేశం మన ప్రజాస్వామ్య మరింత పటిష్టం చేసే అవకాశమవుతుందని చెప్పారు. సవరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ పార్లమెంటు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంటుందనే గట్టి నమ్మకం తనకుందని అన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

### రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నా యని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

## పూలే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.

## తెలుగు రాష్ట్రాల ఐటిడిఎల బలోపేతం

### ఒకరోజు కార్యశాలలో కేంద్ర డైరెక్టర్ సమీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఐటీడీఏల బలోపేత చర్యలపై కేంద్ర ప్రభుత్వం, గిరిజన మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ లోని మాసబ్ టాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో కార్యశాల నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డా. వర్నాలి దేకా హాజరయ్యారు.సమావేశంలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేస్తూ డా. వి. సముజ్వల, సంచాలకులు, గిరిజన సాంస్కృతిక – శిక్షణా సంస్థ ఈ కార్యశాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి హాజరైన గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఎ అధికారులకు స్వాగతంపలికారు. ఐటీడీఏల ప్రస్తుత పరిస్థితి, వాటి బలోపేతం, విభిన్న రాష్ట్రాలలో అమలు అవుతున్న విధానాలలో తేడాలు, నిధుల వినియోగ విధానాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఐటీడీఏల ద్వారా విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని భావించారు. గిరిజన ప్రాంతాలలో జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, యువతకు శిక్షణ, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ద్వారా యువతకు శిక్షణ అందించడం పై చర్చ జరిగింది. గిరిజన హక్కుల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, భూమి సమస్యల పరిష్కారం, వలసల నియంత్రణ వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ జరిగింది. గ్రామ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. గిరిజన విద్యా అభివృద్ధిలో భాగంగా స్థానిక భాషలలో ప్రాథమిక విద్య, కెరీర్ గైడెన్స్, మరియు ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో 100శాతం ఎస్సెస్సీ ఫలితాలు సాధించిన ఉత్తమ పద్ధతులను ఇతర ప్రాంతాలకు విస్తరించాలని నిర్ణయించారు. అంతేకాక, గిరిజన సహకార సంస్థల ద్వారా పెట్రోల్ బంకులు, ఎల్పీజీ, విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాల ఏర్పాటు, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా జీవనోపాధి కార్యక్రమాల అభివృద్ధిపై చర్చించారు.

## వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

- లింకులు ఓపెన్ చేయవద్దని హెచ్చరిక
- అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, ’మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం’ అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ అని పోలీసులు హెచ్చరించారు.ఈ ఫేక్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. దీంతో వారు ఫోన్ కాల్స్‌ను డైవర్ట్ చేయగలరని, మెసేజ్‌లు, క్షిఖలను చదవగలరని, బ్యాంకింగ్ యాప్‌లను గమనించాలన్నారు. యూజర్ తెలియకుండానే ట్రాన్సాక్షన్లు చేయగలరని చెప్పారు. ఈ విధంగా క్షణాల్లో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. నగర పాలక సంస్థలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏ ంఖఙ ÷ల్‌ను కూడా ఇన్‌స్టాల్ చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజలు తమ నీటి బిల్లులను కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే చెల్లించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే స్పందించకుండా అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## 13 నుంచి 18 వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమం

### ప్రజాపాలనలో రోడ్డు భద్రతపై చైతన్యం: డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్–అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అరైవ్–అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని తెలిపారు.

# రోజువారి ఆహారంలో టమోటో జ్యూస్ కూడా తీసుకుంటే బరువు తగ్గుతారు, రోగనిరోధక శక్తి పెరుగుతుంది



కొన్ని రోజుల్లో టమోటా రసం బరువు తగ్గిస్తుంది రోగనిరోధక శక్తి పెరుగుతుంది, పరిశోధనల్లో వెల్లడి. టమోటా రసం సూపర్ ఫుడ్ అంటారు. ఇది పుష్కలంగా విటమిన్లు ఖనిజాలను కలిగి ఉంటుంది. మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి టమోటా రసం ఉత్తమం. టొమాటోస్ వంటగదిలో కనిపించే ప్రధానమైన వాటిలో ఒకటి మరియు తోటలో సులభంగా పండించగల కూరగాయలలో ఇది ఒకటి. ఇటీవలి సంవత్సరాలలో, టమోటా వినియోగం దాని ప్రాసెస్ చేసిన ఉత్పత్తుల వల్ల పెరిగింది, ముఖ్యంగా టమోటా రసం తయారు చేయడం సులభం, మార్కెట్లో సులభంగా లభిస్తుంది శరీరంపై ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ప్రభావాలను కలిగి ఉంటుంది.

టొమాటో జ్యూస్ పోషకమైనది నింపడం కూడా. డైటర్లకు ఇది ఉత్తమమైన పానీయాలలో ఒకటిగా పరిగణిం చబడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, టమోటా రసంలో (మెదడు న్యూరోట్రాన్స్మిటర్లుగా పనిచేసే సహజ అమైనో ఆమ్లం) వంటి అనేక బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయిబీ లైకోపీన్ (టమోటాలు ఎరుపు రంగును ఇచ్చే సహజ వర్ణద్రవ్యం)బీ ఎస్క్యులోసైడ్ ఎ (అనేక ప్రయోజ నాలతో కూడిన స్పిరోసోలేన్ స్టెరాయిడ్ గ్లైకోసైడ్), 13-ఆక్సో -9,11-ఆక్టాడెకాడినోయిక్ ఆమ్లం లేదా 13-ఆక్సో-ఓడిఎ (దీనికి మెటాబోలైట్ పాత్ర ఉంది). తాజా టమోటాలతో పోల్చితే, టొమాటో జ్యూస్ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉందని అధ్యయనం పేర్కొంది, క్యానింగ్ ప్రక్రియ లైకోపీన్ స్థాయిని పెంచుతుంది, 13-ఆక్సో-ఓడిఎ తాజా టమోటా పండ్లలో కాకుండా తాజా టమోటా రసంలో మాత్రమే కనుగొనబడుతుంది. టమోటా రసం తాగడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజ నాలు ఇక్కడ ఉన్నాయి. ఒకసారి చూడండి. కొలెస్ట్రాల్ నియంత్రణలు కొలెస్ట్రాల్ నియంత్రణలు కొలెస్ట్రాల్ నియంత్రించడంలో టమోటా రసం ముఖ్య పాత్ర పోషిస్తుంది. టమోటా రసం రక్తంలో చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించే ఫైబర్ పుష్కలంగా ఉంది. డయాబెటిస్‌ను నిర్వహిస్తుంది డయాబెటిస్‌కు ప్రధాన ప్రమాద కారకం బకాయం. టొమాటో జ్యూస్, శక్తివం తమైన ఆల్ఫా అగోనిస్ట్‌గా, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించట మే కాకుండా, అధిక గ్లూకోజ్ స్థాయిలను కూడా సహాయ పడుతుంది, ఇది డయాబెటిస్ ప్రీ-డయాబెటిక్స్‌లో ఇన్సులిన్ ఇన్సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయప డుతుంది. మంటను తగ్గించడానికి సహాయపడుతుంది (డయాబెటిస్ యొక్క ప్రధాన కారణం) అడిపోనెక్టిన్ అడిపోఆర్ హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతుంది, దీని స్థాయిలు తగ్గడం బకాయం-ప్రేరిత మధుమేహాన్ని ప్రేరేపించడానికి ప్రధాన కారణం కావచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది యాంటీఆక్సిడెంట్లు శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయి. టమోటా రసంలో లైకోపీన్ బీటా కెరోటిన్ వంటి బలమైన కెరోటినాయిడ్ల ఉనికి దాని ఇమ్యునో మోడ్యులేటింగ్ ప్రభావానికి బాగా ప్రసిద్ధి చెందింది. కెరోటినాయిడ్లు కణాల విస్తరణ మరియు కణాల భేదంలో పాల్గొన్న అనేక ప్రోటీన్ల యొక్క వ్యక్తీకరణను మార్చగలవు మరియు హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను స్కావెంజింగ్ చేయగలవు. అందువల్ల టమోటా రసం తీసుకోవడం వల్ల శరీరంలో కెరోటినాయిడ్లు పెరుగుతాయి, ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది స్వయం ప్రతిరక్షక రుగ్మతలను నివారించడంలో సహాయపడుతుంది.

సైటోటాక్సిక్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది లైకోపీన్



క్యాన్సర్-నివారణ లక్షణాలను కలిగి ఉంది. ఒక అధ్యయనం ప్రకారం, అమెరికాలో 80 శాతం కంటే ఎక్కువ లైకోపీన్ టమోటా రసం ఇతర టమోటా ఉత్పత్తు ల నుండి వస్తుంది ఈ టమోటా ఉత్పత్తుల వినియోగం వల్ల ఊపిరితిత్తులు, కడుపు, రొమ్ము ప్రోస్టేట్ వంటి వివిధ రకాల క్యాన్సర్ రకాలను తగ్గిస్తుంది. లైకోపీన్, బలమైన యాంటీఆక్సిడెంట్ కావడం వల్ల శరీరంలో స్వేచ్ఛా రాశు లను తొలగించడానికి సహాయపడుతుంది తద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించవచ్చు లేదా దాని పురోగతిని తగ్గించడంలో సహాయపడుతుంది.

టొమాటో జ్యూస్ వినియోగం గుండె జబ్బులు వంటి తాపజనక సంక్రమించని దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అవసరమైన విటమిన్లు (విటమిన్ సి వంటివి) మరియు ఫినోలిక్ ఆమ్లాలతో పాటు రసంలో లైకోపీన్ (50.4 మి.గ్రా) ఉండటం, గుండె జబ్బులకు ప్రమాద కారకాలు అయిన కొలెస్ట్రాల్ గ్లూకోజ్ స్థాయిలను తగ్గించ డం వంటి శరీర పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. టొమాటో జ్యూస్ తాగడం బరువు తగ్గించడానికి సరళమైన మార్గాలలో ఒకటి. ఒక అధ్యయనం ప్రకారం, టమోటా రసం తాపజనక సైటోకి న్‌లను తగ్గించడంలో సహాయపడుతుంది, దీని అధిక సాంద్రత ఊబకాయం లేదా శరీర బరువు, కొవ్వు ద్రవ్య రాశి, కండర ద్రవ్యరాశి నడుము చుట్టుకొలతతో పెరుగు తుంది. అలాగే, రసంలో కేలరీలు, నింపడం తక్కువగా ఉంటుంది మరియు తద్వారా బరువును ఆరోగ్యకరమైన రీతిలో నిర్వహించడానికి సహాయపడుతుంది.

నిరాశ , ఆందోళనకు చికిత్స చేస్తుంది టమోటా రసంలో లైకోపీన్, అధిక స్థాయిలో ఉన్నాయి. ఈ రెండు సమ్మేళ నాలు ముఖ్యంగా రుతుక్రమం ఆగిన మహిళల్లో నిరాశ, ఆందోళన మరియు మూడ్ స్వింగ్స్ వంటి అనేక మానసిక లక్షణాలను తగ్గించడానికి ప్రసిద్ధి చెందాయి. ఒక అధ్యయనం ప్రకారం, మెదడు న్యూరోట్రాన్స్మిటర్లలో అసమతుల్యత అనేక మానసిక రుగ్మతలకు కారణమ వుతుంది. లైకోపీన్ నాడీ ప్రసారానికి సహాయపడటంతో, టమోటా రసం వంటి ఆహార వనరుల ద్వారా వాటి మొత్తంలో పెరుగుదల అనేక మానసిక ఆరోగ్య రుగ్మతలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది.

మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచుతుంది శరీరం యొక్క అనేక ఇతర విధులకు మద్దతు ఇచ్చే సెల్యులార్ ఫంక్షన్లకు హైడ్రే టెడ్ గా ఉండటం చాలా ముఖ్యం. టొమాటో రసం నీటిలో అధికంగా ఉన్నందున (100 గ్రాముకు 94.5 గ్రా) హైడ్రేషన్ యొక్క అద్భుతమైన వనరుగా పరిగణించబ డుతుంది. అందువల్ల, రసం తీసుకోవడం శరీరం యొక్క ఎలక్ట్రోలైట్లను నిర్వహించడానికి సహాయపడుతుంది, మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచుతుంది, నిర్జలీకరణం వంటి సంబంధిత వ్యాధులను నివారిస్తుంది.

బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించవచ్చు రుతుక్రమం ఆగిపోయిన స్త్రీలు బోలు ఎముకల వ్యాధి వంటి ఎముక సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఒక అధ్యయనం ప్రకారం, టమోటా రసంలో సమృద్ధిగా లభించే లైకోపీన్, ఎముక పునశ్శోషణ మార్కర్ ఎన్-టెలోపెప్టైడ్ (ఎన్‌టిఎక్స్) దాని యాంటీఆక్సిడెంట్ సామర్థ్యం కారణంగా ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

యాంటీ ఏజింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది టమోటా రసంలో కెరోటినాయిడ్లు ఉన్నాయి, ఇవి సహజ యాంటీ ఏజింగ్ సమ్మేళనం. రోజువారీ ఆహారంలో టమోటా రసాన్ని చేర్చడం వలన ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే కణాలకు నష్టం జరగకుండా కణాల పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది, ఇది వృద్ధాప్యం మందగించడానికి అవసరం. మొటిమలు, మొటిమలు పొడి చర్మం వంటి అనేక చర్మ సమస్యలకు చికిత్స చేయడానికి కూడా ఈ రసం సహాయపడుతుంది.

## వర్షాకాలంలో కాంతివంతమైన ముఖం మీ సొంతం కావాలంటే.. బంతిపూలను ఇలా వాడండి



వర్షాకాలంలో వాతావరణం చల్లగా, సరదాగా, రొమాంటిక్ గా ఉంటుంది. అయితే వర్షాకాలంలో అందంతో పాటు కాస్త చిరాకుగా ఉంటుంది. ఈ సమయంలో ఎక్కడికైనా వెళ్లాలంటే గొడుగు, రెయిన్ కోట్ తో పాటు మాస్క్ తప్పనిసరి. ఈ సమయంలో మనం వేసుకున్న మంచి డ్రస్ తో పాటు.. మేకప్ మొత్తం పాడవుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలో అందాన్ని మరింత పెంచుకోవడానికి కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. దీన్ని వాడటం వల్ల ఫ్రెష్ గా, అందంగా, కనిపిస్తారు. ఇంతకీ అదేంటంటే ముద్దబంతి. దీన్ని వాడటం వల్ల అందమే కాదు.. ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ఎందుకంటే దీంట్లో సహజ సిద్ధంగా యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ సుగుణాలు మీ చర్మానికి చక్కని క్లెన్సింగ్ లాగా పని చేస్తాయి. బంతిపువ్వుతో మీ అందాన్ని ఎలా పెంచుకోవచ్చు.. ఆరోగ్యానికి ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం... ఈ ఆహారాన్ని ఒక నెల పాటు తింటే, జుట్టు బాగా వేగంగా పెరుగుతుంది... బంతి పూలు.. బంతి పూలు.. మన దేశంలో ఏదైనా పండుగ, పెళ్లితో పాటు ఏ శుభకార్యమైనా తప్పనిసరిగా ఉండేది పువ్వులు. పసుపురంగులో ఉండే బంతిపూలు మనల్ని ఎంతగానో ఆకట్టుకుంటాయి. దీంట్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఇది వాడటం వల్ల మీ ముఖంపై తేమ, నూనె వంటివి కనిపించకుండా ఫ్రెష్ గా కనిపించే అవకాశం ఉంటుంది. వెడ్డింగ్ ఫ్లవర్.. వెడ్డింగ్ ఫ్లవర్.. ముద్ద బంతి పూలను పెళ్లిళ్లలో ఎక్కువగా వాడతారు. అందుకే దీన్ని వెడ్డింగ్ ఫ్లవర్ అని కూడా పిలుస్తుంటారు. మెహందీ ఫంక్షన్ లో వధువుకు ముద్దబంతి అలంకారం.. మరింత వన్నె తెస్తుంది. ఇది అందం కోసమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. ఇందులోని సహజంగా యాంటీ బాక్టీరియల్ లక్షణాలు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ సుగుణాలు మీ చర్మానికి మంచి క్లెన్సింగ్ లాగా పని చేస్తాయి. దీన్ని ఎలా వాడాలంటే.. దీన్ని ఎలా వాడాలంటే.. బంతి పూలను నీటిలో మరగించి, ఆ నీటిని చల్లార్చి, వడకట్టి వాటితో మీ ఫేసును శుభ్రంగా కడుక్కోవాలి. ఇది మీ ఫేసుకు సహజ సిద్ధంగా టోనర్ లాగా బాగా పని చేస్తుంది. దీన్ని వాడిన తర్వాత ఫేస్ క్రీం కూడా రాసుకోవాల్సిన అవసరం లేదు. మరకలు తొలగిం చుకోవచ్చు.. మరకలు తొలగించుకోవచ్చు.. బంతి పూలతో ఫేస్



మాస్క్ చేసుకోవడం వల్ల మొహం మీది మచ్చలు, మరకలు సులభంగా తొలగించుకోవచ్చు. దీంతో మీ చర్మం వాతావరణానికి తగినట్లుగా మీ చర్మం కూడా అందంగా కనిపించే వీలుంటుంది. ఇలా మేకప్ చేసుకుంటే మీ చర్మంపై నూనె లేకుండా చూసుకోవచ్చు. దీన్ని పగలు, రాత్రి ఏ సమయానికైనా ఉత్తమమైన పద్ధతి అని చెప్పుకోవచ్చు. తెల్ల జుట్టు చాలా త్వరగా రాకుండా ఉండటానికి .. మీరు దీన్ని అనుసరించవచ్చు..! ఎలా తయారు చేసుకోవాలంటే.. ఎలా తయారు చేసుకోవాలంటే.. ముందుగా కొన్ని బంతిపూలను తీసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి లేదా రోట్లో వేసి మెత్తటి పేస్టులా తయారు చేయాలి. దీనికి ఓ స్పూన్ ఆలివ్ ఆయిల్ కలపాలి. దీని వల్ల పేస్ట్ తొందరగా పాడవ్వకుండా ఉంటుంది. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఓ గ్లాస్ జార్ లో తీసుకుని జాగ్రత్తగా నిల్వ ఉంచుకుంటే నాలుగైదు రోజుల వరకు వాడుకోవచ్చు. నెలరోజుల పాటు.. నెలరోజుల పాటు.. ఈ మిశ్రమాన్ని మీ ఫేస్ పై అప్లై చేసి ఆరిపోయాక దాన్ని చల్లని నీటితో కడిగేయాలి. ఇలా మీరు ఒక్క నెలరోజుల పాటు రెగ్యులర్ గా చేస్తే మంచి ఫలితం ఉంటుంది. కాంతివంతమైన చర్మం.. కాంతివంతమైన చర్మం.. ఒక కప్పు మంచినీటిలో కొన్ని బంతిపూల రెక్కలు వేసి.. ఓ ఐదు నిమిషాల పాటు మరిగించాలి. తర్వాత ఈ నీటిని చల్లార్చి, వడకట్టి తాగితే.. కాంతివంతమైన చర్మం మీ సొంతమవుతుంది..

## అంబులెన్స్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

### ప్రమాదంలో ఇద్దరు మృతి..ఒకరికి గాయాలు

**కామారెడ్డి,ఏప్రిల్12(ఆర్ఎన్ఎ):** కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న అంబులెన్స్‌ను వేగంగా దూసుకొచ్చిన ప్రైవేటు బస్సు వెనక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్ సలేహ భాను(63), అంబులెన్స్ డ్రైవర్ షేక్ సర్దార్ (35) ఘటనా స్థలిలోనే మృతి చెందారు. పేషెంట్ భర్త సైఫుల్లా ఖాన్ (76) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. సలేహ భాను ఆరోగ్యం క్షీణించడంతో ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి నుంచి ఆదిలాబాద్‌లోని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వెనుక నుంచి అతి వేగంగా దూసుకొచ్చిన ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో అంబులెన్స్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బస్సు డ్రైవర్‌పై నిర్లక్ష్యంగా వాహనం నడపడం, అతి వేగం వంటి ఆరోపణలతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## జువ్వలదిన్నె హార్బర్‌పై పుకార్లు

### హార్బర్‌ని ప్రైవేటు పరం చేసే ప్రసక్తేలేదు: సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు,ఏప్రిల్12(ఆర్ఎన్ఎ):** జువ్వలదిన్నె హార్బర్‌పై పుకార్లు, అసత్య ప్రచారాలు నమ్మొద్దని.. హార్బర్‌ని ప్రైవేటు పరం చేసే ప్రసక్తేలేదని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణపట్నం పోర్టుకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని ప్రస్తావించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2008లో కృష్ణపట్నం నుంచి వాడరేవు వరకు ఎలాంటి పోర్టులు రాకూడదని జీవో ఎంఎస్ నంబర్- 40 ఇచ్చారని గుర్తుచేశారు. శనివారం నెల్లూరులో సోమిరెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టుపై పెత్తనం కోసం తండ్రిని అడ్డం పెట్టుకుని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జీవో తెప్పించారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహించారు.

పోర్టులు, హార్బర్లు, చివరకు జెట్టీలు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలోనే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె హార్బర్‌లు వచ్చాయని తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సహకారంతో హార్బర్ తెచ్చామని చెప్పారు. దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా 900 మీటర్ల జెట్టీతో హార్బర్ తెచ్చామన్నారు. బ్లూ రివల్యూషన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.130కోట్లు, టీడీపీ ప్రభుత్వం రూ.150కోట్లు నిధులతో జువ్వలదిన్నె హార్బర్‌ని తాము తీసుకువచ్చామని తెలిపారు. జగన్ ఈ నెల 15వ తేదీన జువ్వలదిన్నెకి వస్తానంటున్నారని.. ఏమి చెప్పేందుకు జగన్ వస్తున్నారని ప్రశ్నించారు. పోర్టులు, హార్బర్‌లు, జెట్టీలు రాకుండా జీవో తెప్పించానని చెబుతావా? ఐదేళ్లుపాటు జువ్వలదిన్నె హార్బర్ పూర్తి చేయలేకపోయామని చెబుతావా? అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. వైఎస్‌ని అడ్డుపెట్టుకుని జగన్ అడ్డగోలు జీవోలు తెచ్చారని మండిపడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా పనిచేశావని... నోటికొచ్చినట్లుగా మాట్లాడవద్దని హితవు పలికారు. రూ.288కోట్ల నిధులు తాము తెస్తే... జగన్ హయాంలో నిర్మించడానికి ఐదేళ్లు పట్టిందని ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మల్టీపర్పస్ జువ్వలదిన్నె హార్బర్‌ని మూడు నెలల్లో మత్స్యకారులకు అందజేస్తామని స్పష్టం చేశారు. జువ్వలదిన్నె హార్బర్‌కి 123 ఎకరాల భూమి ఉందని.. 200 బోట్లు వచ్చి నిలిచే అవకాశం ఉందని వెల్లడించారు. జగన్ ఏ రోజైనా ఢిల్లీకి వెళ్లి, ఒక్క ప్రజా ప్రయోజనకర జీవో తీసుకువచ్చావా..? అని ప్రశ్నించారు. సాగర్ డిఫెన్స్ పరిశ్రమతో మత్స్యకారులకు అత్యాధునిక టెక్నాలజీ, ఉపాధి అందుతాయని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

## బాలిక హత్యపై చంద్రబాబు సీరియస్

### ఉన్మాదులను వదిలిపెట్టేది లేదని హెచ్చరిక

**అమరావతి,ఏప్రిల్12(ఆర్ఎన్ఎ):** కడప జిల్లాలో జరిగిన దారుణ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి విషయాల్లో నిందితులను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరాదన్నారు. ఖాజీపేట ప్రాంతంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్య ఘటనపై సీఎం సీరియస్ అయ్యారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఆడబిడ్డల భద్రత విషయం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం



జరిగేలా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. కడప జిల్లా ఖాజీపేటలో రామకీర్తనను(17) వెంకటేశ్ అనే వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. కొంత కాలంగా ప్రేమించాలంటూ బాలికను వేధింపులకు గురిచేశాడు వెంకటేష్. అందుకు బాలిక నిరాకరించడంతో కోపంతో ఊగిపోయిన ప్రేమోన్మాది.. శుక్రవారం బాలిక ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో ఆమె ఒంటిరిగా ఉంది. దీంతో తనను ప్రేమించాలని బలవంతం చేశాడు వెంకటేశ్. అందుకు కీర్తన నిరాకరించడంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో బాలిక గొంతు కోశాడు ఉన్మాది. పొలం పనులకు వెళ్లిన తల్లిదండ్రులు తిరిగి వచ్చి చూడగా కూతురు రక్తపుమడుగులో పడి ఉంది. దీంతో హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో బాలిక చనిపోయింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## న్యాయవాదికి బెదరింపులు

### గాయని మంగ్లీ తదితరులపై కేసు

**హైదరాబాద్,ఏప్రిల్12(ఆర్ఎన్ఎ):** తెలుగు రాష్ట్రాల్లో ఫోక్ సాంగ్స్‌తో విశేష గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ గాయని మంగ్లీ ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు. పెట్టుబడుల పేరుతో డబ్బులు సేకరించి మోసం చేయడం, అలాగే న్యాయవాదిని బెదిరించడం వంటి ఆరోపణలపై ఆమెపై కేసు నమోదవడం సంచలనంగా మారింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు ప్రకారం, మంగ్లీ, ఆమె సోదరుడు శివ మరియు మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మించి ఈ డబ్బులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. అయితే, కాలం గడుస్తున్నా ఎటువంటి లాభాలు ఇవ్వకపోవడం మాత్రమే కాకుండా, పెట్టుబడిగా ఇచ్చిన అసలు డబ్బును కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు ఆందోళన చెందుతూ న్యాయం




కోసం న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో న్యాయవాది జోక్యం చేసుకోవడంతో వివాదం మరింత ముదిరింది. బాధితుల తరఫున డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయగా, మంగ్లీ మరియు ఆమె బృందం నుంచి బెదిరింపులు వచ్చాయని సుబ్బారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా, ఈ కేసులో దర్శకుడు వేణు ఊడుగుల పేరు కూడా వెలుగులోకి రావడం గమనార్హం. మంగ్లీ, శివ, వేణు ఊడుగుల కలిసి ఫోన్ ద్వారా తీవ్రంగా బెదిరించారని, తనను యాక్సిడెంట్ చేయించి చంపేస్తామని హెచ్చరించారని న్యాయవాది ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ పోలీసుల వద్ద రక్షణ కోరారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, మంగ్లీ, శివ, వేణు ఊడుగుల మరియు ఇతరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు.వరుస హిట్ పాటలతో కెరీర్‌లో దూసుకుపోతున్న మంగ్లీపై ఈ తరహా ఆరోపణలు రావడం సినీ, సంగీత రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో నిజానిజాలు ఏవో దర్యాప్తులో తేలాల్సి ఉంది. కాగా, తన పాటలతో మంచి ఫేమ్ అందిపుచ్చుకున్న మంగ్లీ వివాదాలతో ఇమేజ్ బ్యాడ్ చేసుకుంటుంది.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి



**అదిలాబాద్ ఏప్రిల్ 11 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** వివక్షకు వ్యతిరేకంగా,అణగారిన వర్గాల అభ్యున్నతికీ కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపులే అని కలెక్టర్ రాజర్షి షా కొనియాడారు.శనివారం జడ్పీ సమావేశ మందిరంలో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు.పురపాలక చైర్ పర్సన్ బండారి అనూష ,జిల్లా గ్రంథాలయ సంఘం చైర్మన్ మల్లెపూల నరసయ్య ,ఎంపీ గోడం నగేష్ ,ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని నివాళులు అర్పించారు.విద్యార్థులు చేసిన పులే జీవిత చరిత్ర నాటకం, నృత్యం అందరిని ఆకట్టుకుంది. అనంతరం మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే రచించి పాడిన 'జ్యోతిరావు జీవిత చరిత్ర' ఆడియో సిడిని కలెక్టర్,ఎంపీ,ఎమ్మెల్యే ఆవిష్కరించారు.బీసీ సంక్షేమ శాఖ అధికారిని సోనియా,ఎస్సీ సంక్షేమ అధికారిని సునీత కుమారి,ఈడి మనోహర్,కౌన్సిలర్ లు కలాల శ్రీనివాస్,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహా ప్రతిష్టాన కార్యక్రమంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**అదిలాబాద్ ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** భరంపూర్ శ్రీ వెంకటేశ్వర ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి వారి భారీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం జరిగిన హనుమాన్ విగ్రహ ప్రతిష్టపనలో పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో సామజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షులు ముడుపు కేదారేశ్వర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి బర్కం మల్లేష్ , లింగారెడ్డి గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆధ్యాత్మికతతోనే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందన్నారు.తమ స్వంత ఖర్చుతో ఇంత భారీ విగ్రహాన్ని నిర్మించిన విగ్రహ దాతలు గోక లక్ష్మీబాయి– సుభాష్ రెడ్డి ని,గోక రవళి– రఘుకుల్ రెడ్డిని,శ్రీమాన్ రెడ్డి ను అభినందించారు.

## డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం

**- జీజీహెచ్ లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 11: నేటి మన దేశమ్ ప్రతినిధి** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి శనివారం ప్రారంభించారు. అలాగే డెడికేటెడ్ సెమీ ఐసీయూ వార్డును ప్రారంభించి.. అక్కడ అందించే సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ లో ప్రారంభించామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

**కోర్టు నిర్మాణ పనుల పరిశీలన** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. పనుల పురోగతి పై ఆరా తీసి.. ఆర్ అండ్ బీ అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆర్ ఎంఓ డాక్టర్ సంతోష్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, ఆర్ అండ్ బీ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ, ఎంఎల్ కోర్సులో వేములవాడ కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

**వేములవాడ, ఏప్రిల్ 12: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ అర్బన్ కేజీబీవీలో ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ ఫస్ట్ ఇయర్‌లో అక్షిత 486/500 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటింది.ఈ విద్యాసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఆరు కాలేజీలలో కొత్తగా ప్రారంభమైన ఏఐ, ఎంఎల్ కోర్సులో ఈ ఘనత సాధించడం విశేషమని అర్బన్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సప్న తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ పద్మజ, స్పెషల్ ఆఫీసర్ సప్నాతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అక్షితను అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన పీఆర్బీఎం విద్యార్థిని జోనా ఫలాక్



**కోరుట్ల, ఏప్రిల్ 12(నేటి మన దేశమ్ ప్రతినిధి)::** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని పీఆర్బీఎం కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని జోనా ఫలాక్ బైపీసీ గ్రూప్లో 440కి గాను 433 అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటింది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పోతాని ప్రవీణ్ కుమార్ జూన్ ఫలక్ కు అభినందించారు. తమ విద్యార్థులు గత 10 ఏండ్లుగా రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. మంచి మార్కులు సాధించి ప్రతిభా చాటిన విద్యార్థులను ఆయన సన్మానించారు.అత్యధికంగా మార్కులు సాధించడం తనకి ఎంతో ఆనందాన్నికలిగించిందన్నారు. విజయానికి దోహదపడిన తల్లిదండ్రులు, అధ్యాపకులను సిబ్బంధిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి)** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని కార్యకర్తలకు సూచించారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త భాను పటేల్ నివాసం ఏర్పాటు చేసిన సమావేశం లో అయన పాల్గొన్నారు. ఈ మేరకు నిరంజన్ రెడ్డికి పులా బోకే ఇచ్చి, శాలువాతో సన్మానించారు. అనంతరం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎంతో కృషి చేసినప్పటికీ పార్టీ అభ్యర్ధి ఓడిపోవడం విచారం అని అన్నారు. అత్త విశ్వాసం కోల్పోకుండా ప్రతి ఒక్కరు పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్యకర్తల సమస్యలన్నీ పరిష్కరిస్తామని, వారికి అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ మాజీ వార్డ్ మెంబెర్ అరుణ్ కుమార్, సుజాత దేవి, దుర్గ దేవి, కమల, మాయలతా, భాను పటేల్, వెంకట్ రహమత్ బీ, రవి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రింటింగ్ ప్రెస్ పట్టణ కమిటీ ఎన్నికైన మాద్గుండి కుమార్ శివ



**నారాయణపేట ఏప్రిల్ల12 ( నేటి మన దేశమ్ ప్రతినిధి )** నారాయణపేట జిల్లా కేంద్రంలో గల ప్రింటింగ్ ప్రెస్ పట్టణ కమిటీ ని నేడు ఎన్నుకున్నారు.నేడు సమావేశమైన ప్రింటింగ్ ప్రెస్ కమిటీ సభ్యులు అధ్యక్షులుగా మాద్గుండి కున్నప్ప కుమార్ శివ, ప్రధాన కార్యదర్శి గా వారధి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకటేష్ భండారి, గౌరవ అధ్యక్షులుగా మురళి భట్టడ్,కోశాధికారి గా సూతరి చంద్రకాంత్,గౌరవ సలహా సభ్యులు గా దిలీప్ సరోదే, సభ్యులుగా సంబరి శ్రీనివాస్, జుట్టు శ్రీనివాస్,మల్లికార్జున్, ఘనశ్యామ్, సామల అజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేసారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాద్గుండి కున్నప్ప కుమార్ శివ మాట్లాడుతూ కమిటీ సభ్యులు నాపై ఉంచిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని ప్రతినెల రెండవ ఆదివారం కమిటీ సమావేశం అవుతుందని,ప్రింటింగ్ లో కనీస ధరలను నిర్ణయించామని వాటిని ఎవరు ఉల్లంఘించరాదని కోరారు.

## శ్రీ శ్రీనివాస ఆంజనేయ, భవాని, శంకర, దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ వేడుకలు...



**జగిత్యాల ఏప్రిల్ 12(నేటి మన దేశమ్ ప్రతినిధి):** పట్టణంలోని శ్రీ శ్రీనివాస ఆంజనేయ, భవాని, శంకర, దేవాలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా శ్రీ శ్రీనివాసుని కల్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించారు ఉదయం ఆలయంలోని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి నెల స్వామివారి జన్మ నక్షత్రమైన, శ్రవణ నక్షత్రం పురస్కరించుకొని, ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో స్వామి అమ్మవార్లను ఆసీనులు చేసి పలు పుష్పాలతో చక్కగా అలంకరించి శ్రీ శ్రీనివాసుని కళ్యాణం అంగరంగ వైభవంగా వేదమంతో చాలా మద్యం ఆలయ అర్చకులు నిర్వహించారు స్వామి అమ్మవార్ల కళ్యాణానికి విశేష సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి నిర్ధానంద భక్తులయ్యారు. అనంతరం భక్తులకు స్వామి అమ్మవార్ల కళ్యాణ అక్షంతలను అందజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బా శెట్టి లవకుమార్, ఈవో సంగెమ్ సురేందర్, ఆలయ అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, రుద్రాంగి గోపాలకృష్ణ శర్మ, రుద్రంగి శశాంక్ మౌలి శర్మ, కొండపల్లి సూరజ్ శర్మ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, గౌరిశెట్టి గణేష్, గౌరిశెట్టి సాధన, రాగి వెంకటేశం, వొళ్ళాల సత్తయ్య, అను మల్ల ఉమాభారతి, బంగ్లా శేఖర్, భార్గవ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ జ్యోతి మహాత్మా జ్యోతి భా పూలే వర్ధంతి



**కామారెడ్డి,ఏప్రిల్ 12.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** ప్రముఖ సంఘా సంస్కార్త మరియు సామజిక విప్లవ జ్యోతి మహాత్మా జ్యోతి భా పూలే వర్ధంతి సందర్భంగా శనివారం కామారెడ్డి మున్సిపాల్ ఆవరణలో మహాత్మా జ్యోతి భా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ.ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, అడిషనల్ కలెక్టర్ విక్టర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు లక్ష్మి, రాజు,నీలం నాగరాజు, మున్సిపాల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సిరిసిల్ల కేజీబీవీ విద్యార్థుల సత్తా

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 12: నేటి మన దేశమ్ ప్రతినిధి** రాజన్న



సిరిసిల్ల జిల్లాలో కేజీబీవీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరోసారి తమ సత్తా చాటారు.ప్రథమ సంవత్సరం ఫలితాల్లో సిరిసిల్ల కేజీబీవీ బైపీసీలో కీర్తన 436/440 మార్కులు సాధించగా, మర్రిపల్లి ఎంపీసీలో బి. మమత 466/470, రుద్రంగి ఎంపీసీలో జి. మమత 466/470 మార్కులు సాధించారు. తంగళ్లపల్లి కేజీబీవీఎంపిహెచ్డబ్యులో ఎల్. శృతి 490/500 మార్కులతో ప్రతిభ కనబరిచింది. అదే కళాశాలలో సీఈసీలో చి. దివ్య చైత్ర, ఇందు శ్రీ 488/500 మార్కులు సాధించారు. బోయిన్‌పల్లి కేజీబీవీ ఎమెల్టీలో జి. గాయత్రి 482/500, వేములవాడ కేజీబీవీ ఏ ఐ ఎం ఎల్ లో అక్షిత 486/500 మార్కులు సాధించి మెరిశారు.ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వీర్నపల్లి ఎంపీసీలో 95 శాతం సిరిసిల్ల కేజీబీవీ బైపీసీలో 96 శాతం, తంగళ్లపల్లి ఎంపిహెచ్డబ్యులో 97 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. తంగళ్లపల్లి కేజీబీవీ సీఈసీ, ఎంపిహెచ్డబ్యుతో పాటు వేములవాడ ఏఐఎంఎల్ ప్రథమ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 328 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 278 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 478 మందిలో 400 మంది ఉత్తీర్ణత సాధించి మొత్తం 85 శాతం ఉత్తీర్ణత నమోదు అయింది.ఉత్తీర్ణులైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి డా. జగన్ మోహన్ రెడ్డి అభినందించారు.

## అసమానతలను రూపుమాపిన పూలే

**-జయంతి కార్యక్రమంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**అదిలాబాద్ ఏప్రిల్ 11 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** అణగారిన వర్గాల కోసం కృషి చేసిన మహనీయులు గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ(డీసీసీ) కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.ఈ సందర్భంగా జ్యోతి బాపూలే దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ నినాదాలు చేస్తూ వారిని స్మరించుకున్నారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంకి అనిల్,గోలి సంజయ్, మంగేష్ ,పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా,అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం కృషి చేసిన ఆ మహనీయుడు మనకు ఎప్పటికీ



ఆదర్శమన్నారు.సమాజంలో సమానత్వం,అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన జ్యోతిరావ్ పూలే ఆశయాలు ఆదర్శంగా తీసుకోని మనమంతా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

## ఆ కమెడియన్ కోసం వెతుకుతున్న మెగా ఫ్యాన్స్



జనాలను నవ్వించడం కోసం సెలబ్రెటీల వ్యక్తిగత జీవితాల్లోకి దూరితే.. పరిణామాలు ఎలా ఉంటాయో చెప్పడానికి ఈ ఉదంతం ఉదాహరణ. హైదరాబాద్‌కు చెందిన స్టాండప్ కమెడియన్ అనుదీప్ కటికాల.. ఇటీవల ఒక షోలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారమే రేపాయి. మెగా బ్రదర్ నాగబాబు తనయురాలైన కొణిదెల నిహారిక.. విడాకులు తీసుకునే సందర్భంలో, తమ కుటుంబంలో డైవర్స్ తీసుకోవడంలో ఎంతో అనుభవమున్న పవన్ కళ్యాణ్ సలహా తీసుకున్నట్లు చెబుతూ ఒక షోలో కామెడీ పండించడానికి ట్రై చేశాడు అనుదీప్.

అతడి కామెంట్స్ చూస్తే ఎవ్వరికైనా టూమచ్ అనిపించక మానవు. నవ్వించడం కోసం మరీ ఈ స్థాయికి దిగజారిపోవాలా అంటూ అనుదీప్ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇక మెగా ఫ్యాన్స్ అయితే ఈ వీడియోలు చూసి తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో అనుదీప్‌ను ఆటాడేసుకుంటున్నారు అభిమానులు. ఐతే ఆన్ లైన్ ట్రోలింగ్‌తో సరిపెట్టకుండా.. కొందరు అభిమానులు అనుదీప్ స్టాండప్ కామెడీ షోలు నిర్వహించే చోటుకు వెళ్లిపోయారు. అనుదీప్ ది స్ట్రీట్ కామెడీ క్లబ్‌లో షోలు చేస్తుంటాడని తెలుసుకుని అక్కడికి.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉడే మెగా అభిమానుల గ్యాంగ్ వెళ్లింది. అక్కడో కమెడియన్ షో చేస్తుంటే ఆడిటోరియంలోకి వెళ్లి.. అనుదీప్ కోసం ఆరా తీసింది. అతను రాలేదని తెలిసి ఫ్యాన్స్ తనపై బూతుల వర్షం కురిపించారు. పద్ధతిగా కామెడీలు చేసుకోకుండా పర్సనల్స్‌లోకి వస్తారా అంటూ అభిమానులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనుదీప్ ఇక్కడికి రావాలని అరుస్తూ అతణ్ని బండ బూతులు తిట్టారు. అభిమానుల ఆగ్రహం చూస్తుంటే.. అనుదీప్ దొరికితే వీళ్లేం చేస్తారో అనిపించకుండా ఉండదు. అనుదీప్ వ్యాఖ్యల విషయంలో అభ్యంతరాలుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, కేసులు పెట్టాలని సూచించగా.. ముందు అతను బయటికి వస్తే తన సంగతి చూస్తామంటూ అభిమానులు హెచ్చరించారు.

## సర్దార్ 2 ఎందుకు రావడం లేదు




తెలుగులోనూ మంచి గుర్తింపు ఉన్న తమిళ నటుడు కార్తీ ఫిల్మోగ్రఫీలో సర్దార్ సినిమాది ప్రత్యేక స్థానం. నాలుగేళ్ళ క్రితం 2022లో వచ్చిన మొదటి భాగం కోలీవుడ్ లో సూపర్ హిట్ కాగా టాలీవుడ్ లో కమర్షియల్ గా వర్కౌట్ అయ్యింది. ఇందులో రెండు షేడ్స్ లో కార్తీ ఇచ్చిన పెర్ఫార్మన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పటి నుంచే దీనికి సీక్వెల్ కావాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దర్శకుడు మిత్రన్ దానికి అనుగుణంగా ఓపెన్ క్లైమాక్స్ పెట్టి పార్ట్ 2కి లీడ్ ఇచ్చి వదిలేశారు. కట్ చేస్తే మొన్నటి ఏడాదే సర్దార్ 2 షూటింగ్ మొదలైపోయి దాదాపు ఫినిషింగ్ స్టేజికి వచ్చేసింది. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే 2025 దీపావళికి రిలీజ్ కావాల్సి ఉంది. కానీ జరగలేదు. మార్చిలో మైసూర్ లో ఒక ఫైట్ షూట్ చేస్తుండగా కార్తీ కాలికి గాయం తగిలి బ్రేక్ వేశారు. తర్వాత స్టంట్ మ్యాన్ ఏలుమలై ఒక ఛేజ్ తీస్తుండగా చనిపోవడంతో మళ్ళీ బ్రేక్ పడింది. ఇలా రకరకాల వాయిదాలు తీసుకుంటూ సర్దార్ 2 వార్తల్లో నలుగుతూనే ఉంది. ఇప్పుడు కూడా క్లారిటీ లేదు. మాళవిక మోహనన్, ఆషిక రంగనాథ్ హీరోయిన్లు నటించిన ఈ స్పై డ్రామాలో ఎస్జె సూర్య మెయిన్ విలన్ గా నటించారు. అజర్ బైజాన్, బ్యాంకాక్, కజకస్తాన్ లాంటి ప్రాంతాల్లో భారీ ఎత్తున యాక్షన్ ఎపిసోడ్లు తీశారు. ఇంతా జరిగి రిలీజ్ విషయంలో ఏర్పడ్డ సందిగ్ధత ఫ్యాన్స్ ని కలవరపెడుతోంది. ఖైదీ 2 మీద ఎంత క్రేజ్ ఉందో దానికి మిన్నగా సర్దార్ 2 వచ్చిందని, కానీ ప్రొడక్షన్ ఇష్యూస్ ని సరిగా హ్యాండిల్ చేయకపోవడం వల్ల లేట్ అవుతోందని చెన్నై టాక్. అన్నయ్య సూర్యతో క్లాష్ కాకుండా సర్దార్ 2 విడుదలని ప్లాన్ చేస్తున్నారు. సూర్య రెండు కొత్త రిలీజులు వీరభద్రుడు, విశ్వనాథ్ అండ్ సన్స్ కేవలం మూడు నెలల గ్యాప్ లో థియేటర్లలో అడుగు పెట్టనున్నాయి. ఆ తర్వాతే కార్తీ సర్దార్ 2 రంగంలోకి దిగుతుంది. కార్తీ భారీ కంబ్యాక్ కోసం ఎదురు చూస్తున్నాడు. అన్నగారు వస్తారు దారుణంగా డిజాస్టర్ కావడం ఊహించలేకపోయాడు. క్యామియో చేసిన కంగువ కూడా పోయింది. సో ఇప్పుడు ఆశలన్నీ సర్దార్ 2 మీదే ఉన్నాయి. అవి తీరాలనే ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## ఎన్టీఆర్ నీల్ ఏం ఇవ్వబోతున్నారు



మే 20 జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు రానుంది. అభిమానులు మాములు ఎగ్జైట్ మెంట్ తో లేరు. ఏదో స్పెషల్ కంటెంట్ వస్తుందని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా టీజర్ లాంటిది వదిలితే సోషల్ మీడియా షేక్ అయిపోతుందని వాళ్ళ నమ్మకం. కానీ ఇన్ సైడ్ టాక్ ప్రకారం తారక్ బర్త్ డేకి ఎలాంటి వీడియో రాకపోవచ్చు. టైటిల్ రివీల్ లేదా ఒక పవర్ ఫుల్ పోస్టర్ లాంటిది వదిలి అక్కడితో సర్దుకోమనొచ్చని వినికిడి. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇది జరిగితే ఫ్యాన్స్ నిరాశ పడతారు. ఎందుకంటే అసలు సినిమా విడుదలే జూన్ లో ఉంటుందని గతంలో ప్రకటించారు. అలాంటిది ఇప్పుడు కనీసం టీజర్ ఇవ్వకపోవడం అంటే ప్లానింగ్ లోపమనే తెలుస్తుంది. అయితే జోర్డాన్ లో షూట్ చేస్తున్నప్పుడు కలిగిన అవాంతరాలు, టోవినో థామస్ తప్పుకున్నాక మరో ఆర్టిస్టుని రీ ప్లేస్ చేయడంలో జరిగిన ఆలస్యం లాంటి కారణాలు ఎప్పటికప్పుడు స్పీడ్ బ్రేకర్స్ లా మారిపోయాయి. అందుకే ఈ తిప్పలు. సో ఎందుకైనా మంచిది ఫ్యాన్స్ అన్నింటికీ ప్రిపేరయ్యి ఉండటం మంచిది. ఈ లెక్కన సినిమా రిలీజ్ ఎప్పుడనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ మాత్రం తనను ఒత్తిడి చేయొద్దని, డెడ్ లైన్స్ పెట్టుకుని చేయడం తన పద్ధతి కాదని ముందే తేల్చి చెప్పడంతో మైత్రి మేకర్స్ సైతం ఏం చెప్పలేకపోతున్నారని టాక్. ఇలా అయితే దసరా దీపావళి కూడా మిస్ అయ్యేలా ఉంది. 2027 సంక్రాంతి అనుకుంటే మాత్రం పోటీ రసవత్తరంగా మారుతుంది. డ్రాగన్ టైటిల్ లాక్ చేశారా లేదానేది కూడా ఇంకా ఖరారు చేయలేదు. ఆల్రెడీ ఈ పేరుతో గత ఏడాది ప్రదీప్ రంగనాథన్ సినిమా వచ్చింది కాబట్టి వేరే పేరు కోసం నీల్ తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు సమాచారం. మూవీలో తారక్ పేరునే పెట్టాలనే ప్రతిపాదనని సీరియస్ గా చూస్తున్నారట. మరి మే 20కి అది క్లారిటీ ఇస్తారో లేదో చూడాలి. దేవర తర్వాత ఏడాదికి పైగా గ్యాప్ రావడం, వార్ 2 డిజాస్టర్ కావడం లాంటివి జరగడంతో అభిమానుల ఆశలన్నీ నీల్ మీదే ఉన్నాయి.




## అఖిల్ అభిమానులు ఈసారి ఒప్పుకోరు



షూటింగ్ ఆలస్యాలు, రిలీజ్ వాయిదాల తర్వాత ఎట్టకేలకు జూన్ 26 విడుదల తేదీని లెనిన్ లాక్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఒకేసారి మే నుంచి అంత దూరం వెళ్లిపోవడం అభిమానులు ఇష్టం లేకపోయినా బెస్ట్ అవుట్ ఫుట్ వస్తే చాలులెమ్మని సైలెంట్ అయ్యారు. కాకపోతే పోస్ట్ పోన్ కారణంగా పెద్దిని చూపించడమే అంతగా సింక్ కాలేదు. ఇదిలా ఉండగా పెద్ది కొత్త డేట్ మీద యూనిట్ మల్లగుల్లాలు పడుతోంది. రెండు ఆప్షన్లు సీరియస్ గా పరిశీలిస్తున్నారట. మొదటిది జూన్ 4. అదే రోజు యష్ టాక్సిక్ వస్తోంది. మాట మీద ఉంటుందా లేదానే దాని మీద ఇంకా క్లారిటీ లేదు. అఫీషియల్ గా అయితే ప్రకటించారు. నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రస్తుతం బోలెడు సమస్యలు ఎదురుకుంటోంది. జన నాయకుడు సెన్సారే పెద్ద తలనెప్పి అనుకుంటే హెచ్డి క్వాలిటీతో మూవీ పైరసీ కావడం కోలీవుడ్ లోనే కాదు మొత్తం అన్ని పరిశ్రమల్లో కలకలం రేపింది. సో ఇవన్నీ దాటుకుని జన నాయకుడు రిలీజ్ చేసి ఆపై టాక్సిక్ పనులు చూడాల్సి ఉంటుంది. బెంగళూరు టాక్ ప్రకారం టాక్సిక్ ఈసారి చెప్పిన తేదీకి వస్తుంది. అదే జరిగిన పక్షంలో పెద్ది జూన్ 25 లేదా 26 ఎంచుకోవాలి. కానీ ఆల్రెడీ లెనిన్ ఉన్నాడు కాబట్టి పెద్ది జూలైకు వెళ్లే ఆలోచన చేస్తుందా అంటే అనుమానమే. లేదూ మాకు అదే తేదీ కావాలంటే అఖిల్ తప్పుకోవాల్సి ఉంటుంది. రామ్ చరణ్, మైత్రి మేకర్స్ తో లెనిన్ నిర్మాతలు నాగార్జున, నాగవంశీకున్న సత్సంబంధాలు చూసుకుంటే రెండు పరస్పరం క్లాష్ కావడం అసాధ్యమనే చెప్పాలి. పైగా లెనిన్ సోలోగా రావడం ఉత్తమం. కంటెంట్ ఎంత బాగున్నా కాంపిటీషన్ లో కాకుండా ఒంటరిగా వస్తే ఓపెనింగ్స్ తో పాటు మంచి రెవిన్యూ చూడొచ్చు. పెద్ది వస్తుందో రాదో అనే అపనమ్మకంతో లెనిన్ ధైర్యంగా జూన్ 26 వేసేసుకుంది. ఒకవేళ మార్చుకోవాల్సి వస్తే మాత్రం అఖిల్ అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఫైర్ కావడం ఖాయం. మురళికిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన లెనిన్ లో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ కాగా తమన్ సంగీతం సమాకూరుస్తున్నారు.



# బిజినెస్ న్యూస్



## ఈ ఏడాది 25 వేల మంది ఫ్రెషర్లకు అవకాశం: TCS వెల్లడి





ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27) 25 వేలమంది ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు ప్రముఖ ఐటీ సేవల సంస్థ టీసీఎస్ వెల్లడించింది. డిమాండ్‌ను బట్టి మరింత మందిని నియమించుకుంటామని తెలిపింది. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ 44 వేల మంది ఫ్రెషర్లకు అవకాశం కల్పించింది. ప్రైవేటు సెక్టార్‌లో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులను నియమించుకున్న సంస్థగా నిలిచింది. ఈ మేరకు టీసీఎస్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలు మాట్లాడారు. ఇతర కంపెనీల నుంచి ఉద్యోగులను నియమించుకునే విషయంలో కంపెనీ తన విధానంలో ఏమైనా మార్పులు చేసిందా? అని ప్రశ్నించగా.. సాధారణంగా ఒక ఫ్రెషర్‌కి ట్రైనింగ్ ఇచ్చి అతడు పూర్తి స్థాయి ఉద్యోగిగా అందుబాటులోకి రావడానికి 9 నెలల సమయం పడుతుందన్నారు. అదే ఇతర కంపెనీ ఉద్యోగి అయితే వెంటనే అందుబాటులోకి వస్తారన్నారు. వ్యాపార అవసరాలను బట్టి నియామక వ్యూహాలు మారుతూ ఉంటాయని కృతి వాసన్ పేర్కొన్నారు. గడిచిన మూడేళ్లలో కనీసం 40 వేలు, అంతకంటే ఎక్కువ మంది ఫ్రెషర్లను కంపెనీ నియమించుకుంటూ వచ్చిందని పేర్కొన్నారు.

లేఆఫ్‌లపై..

2025-26 ఆర్థిక సంవత్సరంలో 12 వేల మంది ఉద్యోగులను టీసీఎస్ తొలగించిన సంగతి తెలిసిందే. మరో రౌండ్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందా? అని ప్రశ్నించగా.. కంపెనీలో మెరుగైన పనితీరు కనబరిచినంత వరకు కెరీర్‌కు ఇబ్బంది లేదని పేర్కొన్నారు. గతేడాది కోతలకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణమన్న వాదనలను ఈ సందర్భంగా తోసిపుచ్చారు. తొలగించిన ఉద్యోగులు చాలా మంది సీనియర్ లెవల్‌కు చెందిన వారని తెలిపారు.

## వజ్రాలకు పెరుగుతున్న డిమాండ్



దేశీయంగా సహజసిద్ధమైన వజ్రాభరణాల మార్కెట్ గణనీయంగా విస్తరిస్తోంది. 2030 నాటికి ఇది రూ. 1.50 లక్షల కోట్లకు చేరనుంది. పటిష్టమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, మారుతున్న వినియోగదారుల అభిరుచులు ఇందుకు దోహదపడనున్నాయి. డిబీర్స్ గ్రూప్ ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి భారత్‌లో నేచురల్ డైమండ్ జ్యూయలరీ మార్కెట్ భారీ వృద్ధి దశలోకి ప్రవేశిస్తోందని రిపోర్ట్ పేర్కొంది. డైమండ్స్ అనేవి వివాహంలాంటి సంప్రదాయ సందర్భాలకే పరిమితం కాకుండా రోజువారీ ధరించేందుకు కొనుగోలు చేసే ఉత్పత్తుల కేటగిరీలోకి చేరుతున్నాయని వివరించింది. మహిళల్లో ఆర్థిక స్వాతంత్రం పెరుగుతుండటం, జనరేషన్ జెడ్, మిలీనియల్స్ ఆకాంక్షలు ఇందుకు తోడ్పడుతున్నాయి. ఈ వర్గం వాటా మొత్తం మార్కెట్ విలువలో 86 శాతంగా ఉన్నట్లు నివేదిక తెలిపింది. వజ్రాలకు డిమాండ్ కేవలం మెట్రోల్లోనే కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు కూడా గణనీయంగా కనిపిస్తోంది. వ్యక్తిగత ఆదాయాలు పెరిగే కొద్దీ కొత్త తరం వినియోగదారులు సిసలైన, అరుదైన, సహజసిద్ధమైన వజ్రాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని డిబీర్స్ గ్రూప్ గ్లోబల్ ఎస్‌వీపీ శ్వేతా హరిత్ తెలిపారు.

## డీజిల్, ఏటీఎఫ్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్ పెంపు



డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతులపై ఆయిల్ కంపెనీలకు వచ్చే అసాధారణ లాభాల మీద పన్నులను (విండ్‌ఫాల్ ట్యాక్స్) కేంద్రం పెంచింది. దీనితో ఇది డీజిల్‌పై లీటరుకు రూ. 21.50 నుంచి రూ. 55.5కి, విమాన ఇంధనం ఏటీఎఫ్‌పై లీటరుకు రూ. 29.5 నుంచి రూ. 42కి పెరిగింది. ప్రస్తుతం పెట్రోల్ ఎగుమతులపై ఎలాంటి సుంకాలు లేవు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశీయంగా ఇంధన లభ్యతను పెంచేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల హెచ్చుతగ్గులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ విండ్‌ఫాల్ పన్నులను క్రమపద్ధతిలో సవరిస్తూ వస్తోంది. దేశీయ చమురు ఉత్పత్తిదారులు అంతర్జాతీయ ధరల పెరుగుదల వల్ల పొందే అదనపు ప్రయోజనాలను నియంత్రించడమే ఈ పన్ను ప్రధాన ఉద్దేశం. ఈ పెంపు వల్ల ప్రభుత్వ ఖజానాకు అదనపు ఆదాయం సమకూరడమే కాకుండా, దేశీయ రిఫైనరీలు తమ ఉత్పత్తులను విదేశాలకు తరలించకుండా స్థానిక మార్కెట్ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేలా చేస్తుంది.

## బెంజ్ కీలక నిర్ణయం: నాలుగు మోడల్స్‌కు గుడ్‌బై!



ప్రముఖ వాహన తయారీ సంస్థ మెర్సిడెస్-బెంజ్.. ఇండియన్ మార్కెట్ నుంచి A-క్లాస్ సెడాH, EQA, EQB, EQE SUVలను నిలిపివేసింది. కంపెనీ ఈ నాలుగు మోడళ్లను తన అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా తొలగించింది. మెర్సిడెస్ బెంజ్.. కొత్త ప్రీమియం కార్లను దేశీయ విఫణిలో లాంచ్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న నాలుగు మోడల్స్ నిలిపివేసింది. కాగా సంస్థ ఏప్రిల్ 24న మూడవతరం సీఎల్ఏ కారును లాంచ్ చేయనుంది. మార్చి 2021లో ప్రారంభమైన ఏ-క్లాస్ లిమోసిన్, గతంలో భారతదేశంలో అత్యంత సరసమైన మెర్సిడెస్-బెంజ్‌గా ఉండేది, దీని ధరలు రూ. 44.46 లక్షల నుంచి రూ. 45.92 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉండేవి. దాని ఉత్పత్తి నిలిపివే యడంతో, ఇప్పుడు GLA SUV ఈ స్థానంలోకి చేరనుంది. ఈ కారు ధరలు సుమారు రూ. 51.80 లక్షల నుంచి రూ. 55 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంది. దీన్నిబట్టి చూస్తే బెంజ్ కారు ప్రారంభ ధర పెరిగినట్లు స్పష్టమవుతోంది. జీఎల్ఏ కారుకు ఎలక్ట్రిక్ ప్రతిరూపంగా నిలిచిన EQA, భారతదేశంలో మెర్సిడెస్-బెంజ్ యొక్క అత్యంత సరసమైన బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం, దీని ప్రారంభ ధర సుమారు రూ. 66 లక్షలు. మెర్సిడెస్ బెంజ్ లాంచ్ చేయనున్న కొత్త ఎలక్ట్రిక్ కారు జూూ జుం 800-వోల్ట్ ఎలక్ట్రికల్ సిస్టమ్‌ను కలిగి ఉంది. ఇది భారతదేశంలో లాంచ్ కానున్న దీని ఎంట్రీ-లెవల్ 85ఎెజ్త 250ం వెర్షన్, ఔ్యూ సైకిల్ ప్రకారం.. సుమారుగా 792 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. వెనుక భాగంలో అమర్చిన ఎలక్ట్రిక్ మోటార్ 272 హార్స్ పవర్ ఉత్పత్తి చేస్తుంది, దీనివల్ల సీఎల్ఏ ూా 250ం కేవలం 6.7 సెకన్లలో పూర్తిగా ఆగి ఉన్న స్థితి నుండి 100 కిమీ/గం వేగాన్ని అందుకోగలదు.

## సంపాదనంతా నీళ్లలా ఖర్చయిపోతున్నదా..

### అయితే ఈ మనీ సేవింగ్ టిప్స్ మీ కోసమే..!





మనిషి సంతోషంగా జీవించాలంటే బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చుకోగలగాలి. ఆ అవసరాలన్నీ డబ్బుతో ముడిపడి ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరు అవకాశాలు, వనరులను బట్టి తమతమ స్థాయిలో డబ్బు సంపాదించే ప్రయత్నం చేస్తుంటారు. అయితే సంపాదించిన డబ్బును ఎలా పొదుపు చేయాలనేది చాలామందికి తెలియదు. మనిషి సంతోషంగా జీవించాలంటే బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చుకోగలగాలి. ఆ అవసరాలన్నీ డబ్బుతో ముడిపడి ఉంటాయి. అందుకే ప్రతి ఒక్కరు అవకాశాలు, వనరులను బట్టి తమతమ స్థాయిలో డబ్బు సంపాదించే ప్రయత్నం చేస్తుంటారు. అయితే సంపాదించిన డబ్బును ఎలా పొదుపు చేయాలనేది చాలామందికి తెలియదు. అందుకే అతిగా ఖర్చు చేస్తారు. అలా అనవసరపు ఖర్చు చేయడంవల్ల చేతిలో డబ్బు నిలువదు. అత్యవసర పరిస్థితులు ఎదరైనప్పుడు చేతిలో డబ్బులు లేకపోతే అవస్థలు పడాల్సి వస్తుంది. అలాంటి అవస్థలు తప్పాలంటే సంపాదించిన దానిలో నెలకు కనీసం 1% నుంచి 5% అయినా సేవ్ చేయాలని నిపుణులు చెబుతున్నారు. మరి మనీని ఎలా సేవ్ చేయాలో ఇప్పుడు చూద్దామా..?

కార్డులకు దూరం

ఈ రోజుల్లో డెబిట్, క్రెడిట్ కార్డులు, ఫోన్ పే, గూగుల్ పే లాంటి ఆన్‌లైన్ చెల్లింపులు పెరుగుతున్నాయి. చాలామంది నగదుకు బదులుగా వాటినే ఉపయోగించేందుకు ఇష్టపడుతున్నారు. అయితే కార్డులను ఉపయోగించడంవల్ల మీరు సాధారణం కంటే ఎక్కువ డబ్బును ఖర్చు చేస్తారని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే మీ కార్డులో నుంచి ఎంత డబ్బు బయటకు వెళ్తుందో పట్టించుకోరని, అతిగా ఖర్చు చేసి తిరిగి చెల్లించాల్సి వచ్చినప్పుడు బాధపడాల్సి వస్తుందని చెబుతున్నారు. కాబట్టి కార్డులకు బదులుగా నగదును ఖర్చులకు వాడితే భయంతో తక్కువ ఖర్చు చేస్తారని అంటున్నారు.

## వివాహ వేడుకలో బీఆర్ఎస్ నేత చెల్మెడ



**వేములవాడ, ఏప్రిల్ 12: నేటి మన దేశమ్ ప్రతినిధి** చందుర్తి మండలం మూడపల్లి గ్రామ ఉపసర్పంచ్ వట్టిమల్ల రవిలత కుమార్తె వివాహం వేములవాడ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు డప్పుల అశోక్, అంజి బాబు, సర్పంచ్‌లు నరేష్, రెడ్డవేణి పరశరామ్, మంత సందీప్, పెద్ది రాజు, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం - కరపత్రం ఆవిష్కరణ



**కోరుట్ల, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి)::**ఈనెల 18వ తేదీన నిర్వహించే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పట్టణంలోని వేములవాడ రోడ్డు లోగల ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ శనివారం రోజున సాయంత్రం పట్టణంలోని పద్మపురి వాడలో గల వినాయక స్వామి టెంపుల్ వద్ద హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుదర్శన ఆశ్రమ దండి స్వామి, డాక్టర్ భీమనాతి శంకర్ లు హాజరవుతారని, లలితా సహస్ర పారాయణం, గోమాత పూజ, పిన్నంశెట్టి కళాక్షేత్రం వారిచే నృత్య ప్రదర్శన తదితర కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, నీలి ఆంజనేయులు, గాంధారి సత్యనారాయణ, రాధారపు సత్యనారాయణ, పిన్నంశెట్టి భానుమూర్తి, భోగా అజయ్, తనుగుల రాజశేఖర్, కట్ల శివకుమార్, రొండి రవి, చేన్న రాజశేఖర్, ఓం ప్రకాష్, కోనేటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల భద్రత కోసం పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం

### డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి

**మంచిర్యాల, ఏప్రిల్ 12, నేటి మనదేశమ్:**ప్రజల రక్షణ, సమస్యల పరిష్కారం, భద్రత కొరకు పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ భవనాన్ని మల్టీ జోన్-1 ఐ.జి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి ఎ.సి.పి. కిరణ్ కుమార్, ఇతర పోలీసు అధికారులతో కలిసి పోలీస్ గౌరవ వందనం




స్వీకరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ ప్రజల రక్షణకు, భద్రతకు, సమస్యల పరిష్కారానికి, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు మరింత చేరువలో మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని, ప్రజారక్షణలో సాంకేతికతను వినియోగించి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి హాజరై డ్రైవర్లకు కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్యుడి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు చట్టం ఒకటేనని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించవలసిందేనని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రహదారి సౌకర్యాలు పెరుగుతున్నాయని, తదనగుణంగా వాహనాల వినియోగం పెరుగుతుందని, వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు. ఒక రహదారి ప్రమాదం ఒక కుటుంబం మొత్తాన్ని రోడ్డుపై పడేస్తుందని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. గతంలో కంటే వాహనాల సంఖ్య పెరిగిందని, ఇప్పుడు వాహనాలను మరింత జాగ్రత్తగా నడపవలసిన అవసరం ఉందని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా, సక్రమంగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని, పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయకూడదని, వాహనాలు నడిపే సమయంలో ఎట్టి పరిస్థితులలో మొబైల్ వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. వాహనాలు రహదారికి ఎడమవైపు నుండి వెళ్లాలని, ఎట్టి పరిస్థితులలో ముందు వెళ్తున్న వాహనాలను ఎడమవైపు నుండి ఓవర్ టేక్ చేయకూడదని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. తదనంతరం రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారి కుటుంబాలకు భీమా చెక్కులు అందజేశారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని దుర్గామాత ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు రామగుండంలోని జ్యోతి గెస్ట్ హౌస్ కు చేరుకున్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ను జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం బిజెపి మండల శాఖ నూతన కార్యవర్గం..

**కరీంనగర్, ఏప్రిల్ 12 నేటి మన దేశమ్ ప్రతినిధి** శంకరపట్నం మండల బిజెపి నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజునబిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ప్రకటించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. 45 మందితో మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు మండల ఉపాధ్యక్షులుగా ఎలుకపెల్లి సంపత్, కొయ్యడ రజిత, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్ ప్రధాన కార్యదర్శులుగాలి నిమ్మిశెట్టి సంపత్, సుదగోని శ్రీనివాస్ ,మండల కార్యదర్శులుగావడ్లకొండ రాజేందర్ గౌరవేణి శ్రీనివాస్ గుర్రం రేణుక రెడ్డి శ్రీనివాసు,కోశాధికారిగాలి బోడ తిరుపతిరెడ్డిలతో పాటు మరో 34 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు అనిల్ పేర్కొన్నారు.అలాగే ఎస్టి మోర్చ మండల అధ్యక్షుడిగా లోకిని కుమార్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా కనకం కుమార్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా చెర్ల అనిత, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా రేమిడి రాజిరెడ్డి, ఓబీసీ మోర్చ మండలాధ్యక్షుడుగా వెంగళ ప్రవీణ్, యువ మోర్చా మండల అధ్యక్షుడిగా బొజ్జ సాయి ప్రకాష్ లను ఎన్నుకున్నట్లు అనిల్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆమోదంతో పూర్తిస్థాయి నూతన కమిటీని ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

## మున్నూరుకాపు కౌన్సిలర్లకు ఘన సన్మానం



**కోరుట్ల, ఏప్రిల్ 12(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**/మిర్యాలగూడ శ్రీ సిద్ధి వినాయక మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా గెలిచిన మున్నూరుకాపు కౌన్సిలర్లకు ఆత్మీయ అభినందన సన్మాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుప్పాల ప్రభాకర్ - ఉమాదేవి, టేకుల నరేష్ - శిరీష, శీలం వేణుగోపాల్ - జయలక్ష్మి, కస్తూరి లక్ష్మి నారాయణ - వాణి, తోట గంగాధర్ - లక్ష్మి, యాటం పద్మ (చిట్టీ) లను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్నూరుకాపులు ఐకమత్యంతో ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘ గౌరవ అధ్యక్షులు పైకారి రవీందర్, అధ్యక్షులు అన్నం యాదగిరి, ఉపాధ్యక్షులు టేకుల నరేష్, చింతామణి ప్రభాకర్, కార్యదర్శి తక్కూరి భాస్కర్, సహాయ కార్యదర్శి కె. ప్రభాకర్, కోశాధికారి దావేరి పురుషోత్తం, కార్యవర్గ సభ్యులు సోవినవేణి రాములు, గంగ్ర మల్లేశం, కూర దేవేందర్, పాము సాయిలు, గోనెల రాజశేఖర్, గందె వినోద్, గంగ్ర మహీధర్, గౌరవ సలహాదారులు పుప్పాల ప్రభాకర్, తుంగూరి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీజన్ కార్మికులు ఏ.పి.ఎస్.ఈ.బి. రూల్స్ సాధించే వరకు 1104 యూనియన్ అండగా ఉంటుంది

### 1104 యూనియన్ డివిజన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి

**నారాయణపేట ఏప్రిల్ 12 ( నేటి మన దేశమ్ ప్రతినిధి)** విద్యుత్ ఆర్టీజన్లు గత 5 రోజుల నుండి చేస్తున్న సమ్మె కు ఆదివారం 1104 యూనియన్ నారాయణపేట డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ ప్రెసిడెంట్ గోవిందరాజు, సర్కిల్ అడిషనల్ సెక్రెటరీ జీ. రవీంద్ర చారి, ఎల్.ఎమ్. అచ్యుత రెడ్డి, భీమ్ రెడ్డి, రమేష్, శాంతకూమార్ లు మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా 1104 యూనియన్ డివిజన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీజన్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా ఏపిఎస్ఈబి రూల్స్ సాధించేవరకు రాష్ట్ర నాయకత్వం 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా నాయకత్వం లో రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు ఆర్టీజన్ కార్మికుల సమ్మె కు అండగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆర్టీజన్ కార్మికులు ఎవ్వరూ అధైర్య పడవద్దని మీ వెంబడే 1104 యూనియన్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిన్న కేటి.పి.ఎస్. లో సమ్మె నిర్వహిస్తున్న కార్మికులపై యాజమాన్యం టర్మినేషన్ నోటీసులు వాట్సాప్ లో పంపించగా, అట్టి కార్మికులకు 1104 యూనియన్ అండగా నిలిచి, ప్రభుత్వంతో చర్చలు జరిపి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేసిందని శ్రీధర్ రెడ్డి ఈ సభలో తెలిపారు. కావున ఆర్టీజన్ కార్మికుల న్యాయమైన కోరికలు నెరవేర్చే వరకు తమ యూనియన్ ఎప్పుడు కార్మిక పక్షాన పోరాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వంటవార్పు కార్యక్రమంలో నాయకులు పాల్గొని కార్మికులలో మనోధైర్యం నింపారు. మీ వెంట మేముంటామని భరోసా కల్పించారు. అవసరమైతే ఈ సమ్మెలో తాము సైతం విధులు బహిష్కరించేందుకు వెనకాడబోమని అభిప్రాయం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో టి.వి.ఏ.ఈ జే.ఏ.సి రాష్ట్ర నాయకుడు రాఘవెందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ దిల్ దార్. , డివిజన్ చైర్మెన్ నర్సింహులు. కొ. ఛైర్మన్. లక్ష్మికాంత్., రమేష్., కన్వీనర్ జైపాల్. శ్రీధర్, ప్రచార కార్యదర్శి జె. వెంకటెష్ , గుండప్పా, మహమ్మద్ పాషా ఇతరనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స, పునరావాస సేవలు అందుబాటులో జిల్లా కలెక్టర్ అంకిత్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12, (నేటి మనదేశమ్),** కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స, పునరావాస సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం అదే ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా మత్తు వ్యసనానికి గురైన వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు, నిపుణుల పర్యవేక్షణలో పునరావాస సేవలు, నిరంతర కౌన్సిలింగ్ అందించబడతాయని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మద్యానికి బానిసై చికిత్స కోసం వచ్చిన రోగితో మాట్లాడి, రోజువారీ ఆదాయం, మద్యంపై ఖర్చు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వ్యక్తి తాను మద్యం మానేందుకు పలు మార్లు ప్రయత్నించినప్పటికీ, వణుకుడు, ఫిట్స్ వంటి సమస్యలు రావడంతో చికిత్స కోసం ఈ కేంద్రానికి వచ్చానని తెలిపాడు. ఈ తరహా కేసులకు అందిస్తున్న వైద్య సేవలు, కౌన్సిలింగ్ విధానాలు, చికిత్స ప్రక్రియ గురించి కలెక్టర్ అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు పూర్తిగా కోలుకునేలా సమగ్ర చికిత్సతో పాటు నిరంతర కౌన్సిలింగ్ అందించాలని వైద్యులకు సూచించారు. ఇదే సందర్భంగా "డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే" కార్యక్రమం కింద నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ ప్రశంస పత్రాలు, శిల్డులను అందజేశారు. యువతలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. మత్తు వ్యసన నిర్మూలనలో ప్రభుత్వ శాఖలు, వైద్య విభాగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు బాధితులను ప్రోత్సహించి, ఈ కేంద్రం సేవలను వినియోగించుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, ఆసుపత్రి సూపరెడెంట్ రమేష్, డాక్టర్ రాధిక, డాక్టర్ రాదా మోహన్, ఇతర వైద్యులు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను సాధించాలి..

### రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి చేతుల మీదుగా గ్రంథాలయం ప్రారంభం...



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్ ప్రతినిధి )** ::కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలోని పాత పోలీస్ స్టేషన్‌ను ఆధునిక సదుపాయాలతో గ్రంథాలయంగా అభివృద్ధి చేసి, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువత కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ గ్రంథాలయాన్ని ఆదివారం రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు మెరుగైన చదువు వాతావరణం కల్పించడం, పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు అవసరమైన వనరులు అందించడం లక్ష్యంగా ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, సాధన మెటీరియల్, ప్రస్తుత వ్యవహారాల పుస్తకాలు, మరియు వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడే గ్రంథాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రశాంతమైన చదువు వాతావరణంతో పాటు, యువతకు ఉపయుక్తమైన అన్ని సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ మరియు రెబ్బెన సీఐ సంజయ్, ఎస్ ఐ వెంకటకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, బెల్లంపల్లి ఏరియా జిఎం విజయభాస్కర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వినియోగంపై అవగాహన కోసం 'హెల్మెట్ చౌక్' ప్రారంభం..

అరైవ్.. అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ పట్టణంలోని చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన భారీ హెల్మెట్ ఆకార నిర్మాణం "హెల్మెట్ చౌక్"ను రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే సందేశాన్ని ప్రజల్లో బలంగా చేరవేయాలన్న లక్ష్యంతో ఈ ప్రత్యేక నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. హెల్మెట్ వినియోగం ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి వాహనదారు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని చెప్పారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచేందుకు ఈ "హెల్మెట్ చౌక్" ఒక ప్రతీకగా నిలుస్తుందని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తమ భద్రతకు అత్యవసరమని అధికారులు సూచించారు. రోడ్డు నియమాలను పాటించడం ద్వారా మన ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని తెలియజేశారు..

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థి కళాశాల ప్రభంజనం



**ఆదిలాబాద్ ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** పట్టణంలోని విద్యార్థి కళాశాల విద్యార్థులు నిన్న వెలువడిన ఇంటర్ ఫలితల్లో ప్రభంజనం మోగించారు. ఎంపిసి రెండవ సంవత్సరంలో ఆడే ప్రణయ్ వెయ్యి మార్కులకు గాను 969 మార్కులు,బైపిసి రెండవ సంవత్సరంలో సౌమ్య 954 మార్కులు,స్వాతి 941,ఐశ్వర్య 939,సాత్విక నీలోమా 911,అలాగే సిఇసి లో అభినవ్ 900 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి సన్మానించి భవిష్యత్తులో ఎన్నో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధికార ప్రతినిధి బీనదేవి,వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్ కుమార్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు నిజం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, ఏప్రిల్ 12: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ పట్టణం5, 9,10 వార్డులు, రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేసే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు గృహ సౌఖ్యాన్ని పొందుతున్నాయని తెలిపారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు సిరిగిరి సంగీత శ్రీకాంత్, తోటరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనకరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు చిలక రమేష్, మైలారం రాము, సిరిగిరి శ్రీరాములు, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వక్కలభరణం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.

## జూదం జీవితాలను చిన్నాభిన్నం చేస్తుంది - అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం



**కామారెడ్డి,ఏప్రిల్ 12. (నేటి మనదేశమ్ ప్రతినిధి)**జూదం అనేది కేవలం ఒక వ్యసనం మాత్రమే కాదు; అది ఒక కుటుంబం యొక్క ఆర్థిక పునాదులను కూల్చే సామాజిక మహమ్మారి. క్షణికానందం కోసం జూదానికి బానిసలైతే, అది అప్పుల ఊబిలోకి నెడుతూ, చివరికి ఆత్మహత్యల వంటి దారుణ పరిణామాలకు దారితీస్తుంది. ప్రజలు, ముఖ్యంగా యువత, ఇటువంటి అక్రమ మార్గాలకు దూరంగా ఉండి బాధ్యతాయుత పౌరులుగా తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్పష్టం చేశారు.రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇసన్నపల్లి గ్రామ శివారులో అక్రమంగా జూదం ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు, ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ. 7,710 నగదుతో పాటు ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి సమాచారం అందించాలని పోలీస్ శాఖ కోరుతోంది. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వడానికి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## కేంద్రమంత్రికి కంది శ్రీనివాస రెడ్డి సత్కారం



**ఆదిలాబాద్ ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** హైదరాబాద్ ఖత్రియా హోటల్ లో జరిగిన ఏ ఎన్ ఎన్ మహా అవార్డ్స్ ఫంక్షన్ కి ముఖ్య అతిథులు గా హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయాలను ఏఎన్ఎన్ చైర్మన్ కంది శ్రీనివాస రెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం అవార్డు గ్రహీతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులను అందజేశారు.

## ఆర్టీజన్ కార్మికులు ఏ.పి.ఎస్.ఈ.బి. రూల్స్ సాధించే వరకు 1104 యూనియన్ అండగా ఉంటుంది

**<u>1104 యూనియన్ డివిజన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి</u>**



**నారాయణపేట ఏప్రిల్ 12 ( నేటి మన దేశమ్ ప్రతినిధి)** విద్యుత్ ఆర్టీజన్లు గత 5 రోజుల నుండి చేస్తున్న సమ్మె కు ఆదివారం 1104 యూనియన్ నారాయణపేట డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ ప్రెసిడెంట్ గోవిందరాజు, సర్కిల్ అడిషనల్ సెక్రెటరి జీ. రవీంద్ర చారి, ఎల్.ఎమ్. అచ్యుత రెడ్డి, భీమ్ రెడ్డి, రమేష్, శాంతకుమార్ లు మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా 1104 యూనియన్ డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీజన్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులతో సమానంగా ఏపిఎస్ఈబి రూల్స్ సాధించేవరకు రాష్ట్ర నాయకత్వం 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా నాయకత్వం లో రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు ఆర్టీజన్ కార్మికుల సమ్మె కు అండగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆర్టీజన్ కార్మికులు ఎవ్వరూ అధైర్య పడవద్దని మీ వెంబడే 1104 యూనియన్ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిన్న కేటి.పి.ఎస్. లో సమ్మె నిర్వహిస్తున్న కార్మికులపై యాజమాన్యం టర్మినేషన్ నోటీసులు వాట్సాప్ లో పంపించగా, అట్టి కార్మికులకు 1104 యూనియన్ అండగా నిలిచి, ప్రభుత్వంతో చర్చలు జరిపి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేసిందని శ్రీధర్ రెడ్డి ఈ సభలో తెలిపారు. కావున ఆర్టీజన్ కార్మికుల న్యాయమైన కోరికలు నెరవేర్చే వరకు తమ యూనియన్ ఎప్పుడు కార్మిక పక్షాన పోరాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వంటవార్పు కార్యక్రమంలో నాయకులు పాల్గొని కార్మికులలో మనోధైర్యం నింపారు. మీ వెంట మేముంటామని భరోసా కల్పించారు. అవసరమైతే ఈ సమ్మెలో తాము సైతం విధులు బహిష్కరించేందుకు వెనకాడబోమని అభిప్రాయం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో టి.వి.ఏ.ఈ జే.ఏ.సి రాష్ట్ర నాయకుడు రాఘవెందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ దిల్ దార్. , డివిజన్ చైర్మెన్ నర్సింహులు. కొ. ఛైర్మన్. లక్ష్మీకాంత్., రమేష్., కన్వీనర్ జైపాల్. శ్రీధర్, ప్రచార కార్యదర్శి జె. వెంకటేష్ , గుండప్పా, మహమ్మద్ పాషా ఇతరనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా ప్రాణం ముఖ్యం..

**<u>- తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి</u>**

**<u>- అర్మడ్ అధికారుల, సిబ్బంది నూతన పోలీసు నివాస భవనాలను ప్రారంభించిన డీజీపీ</u>**



**పెద్దపల్లి ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**::రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డిని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు సాదరంగా పూల మొక్క అందజేసి ఆహ్వానించారు. కమిషనరేట్ సాయుధ పోలీసు సిబ్బంది గౌరవవందనం సమర్పించి డీజీపీకి స్వాగతం పలికారు.అనంతరం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పోలీస్ అధికారులతో కలిసి రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “అరైవ్... అలైవ్” కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా కొనసాగించాలని సూచించారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఒక సామాజిక సమస్యగా మారాయని, వాటిపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని తెలిపారు. ఇందుకోసం ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే “అరైవ్... అలైవ్” కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలను గణనీయంగా తగ్గించడం అత్యంత అవసరమని పేర్కొంటూ, ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని తెలిపారు.“వేగం కన్నా ప్రాణం ముఖ్యం” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా చేయాలని, అరివ్, ఆలివ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని ఆదేశించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై ప్రత్యేక శిక్షణలు నిర్వహించడం, సీట్‌బెల్ట్, హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం ప్రాణాంతక పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల్లో బాధితుల కుటుంబ సభ్యుల అనుభవాలు, అభిప్రాయాలను ప్రజలతో పంచుకోవడం ద్వారా అవగాహన మరింత పెరుగుతుందని సూచించారు. ప్రస్తుతం నేరాలు కొత్త రూపాలు దాల్చుతున్నాయని, నేరస్తులు టెక్నాలజీ వినియోగించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అందువల్ల ప్రతి అధికారి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ప్రజల్లో కూడా అవగాహన పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు.అనంతరం గోదావరిఖని ఐబీ కాలనీలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.12.29 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పోలీస్ క్వార్టర్స్‌ను ప్రారంభించారు. ఈ క్వార్టర్స్ నిర్మాణ పనులు 2024 ఫిబ్రవరి 22న ప్రారంభమయ్యాయి. మొత్తం ఒక ఏసీపీ హౌస్, రెండు ఆర్ఐ క్వార్టర్స్,నాలుగు ఆర్ఎస్ఐ క్వార్టర్స్, 12 ఏఆర్ఎస్ఐ క్వార్టర్స్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్ల కోసం నివాస గృహాలను నిర్మించారు. పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఆధునిక భవనాలు పోలీసు సిబ్బందికి మెరుగైన నివాస వాతావరణాన్ని కల్పించడంతో పాటు, పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయని డీజీపీ అన్నారు. రామగుండం కమిషనరేట్ పోలీస్ ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్-× ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, టీజీపీఐసీఎస్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీత్, ఏసీపీలు, సీఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలు అర్థరహితం

-

**<u>ధర్మపురి తలాపున గోదావరి ఉన్న తాగునీటి ఇవ్వలేని అసమర్థ నేత కొప్పుల..</u>**

**<u>మీహాయంలో అభివృద్ధి చేస్తే బిఆర్ఎస్ పార్టీని ఎందుకు ఆదరిస్తలేరు..?</u>**

**<u>మీడియా సమావేశంలో మాజీ మంత్రిపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు</u>**



**ధర్మపురి, ఏప్రిల్ 12(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలు అర్థరహితమని ,ధర్మపురి పట్టణానికి తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రజలకు తాగునీటిని అందించలేని అసమర్థ నేతగా కొప్పుల ఈశ్వర్ పేరు తెచ్చుకున్నారని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు విమర్శించారు..ఒక ఛానల్ ఇంటర్వ్యూలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన ఆరోపణపై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, గొల్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, వెల్గటూర్ మండల పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి లతో కలిసి ఆదివారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన పదేళ్ల పాటు ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారో ప్రజలకు తెలుసునని అన్నారు. ధర్మపురి పట్టణానికి తాలాపున గోదావరి నది ఉన్న ధర్మపురి ప్రజలకు బుక్కెడు తాగు నీటిని అందించలేని అసమర్థ నేతగా కొప్పుల ఈశ్వర్ పేరు తెచ్చుకున్నారని విమర్శించారు.వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాల మూతపడిన కొప్పుల ఈశ్వర్ పట్టించుకోక పోవడంతో 2023లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల లోపు ధర్మపురి లోని కళాశాల పునరుద్ధరణకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇటీవల అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని గుర్తు చేశారు.టీయూఎఫ్ఐడీ ద్వారా రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టిన అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో ధర్మపురిలో మంచినీటి ట్యాంక్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రజల నీటి అవసరాలు తీర్చడానికి రూ. 2 కోట్లతో బోర్ వెల్స్ తవ్వించడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 25 లక్షలతో పనులు చేపట్టామని, ధర్మపురి పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి 2026-27 విద్యా సంవత్సరం లో తరగతులు ప్రారంభించుకోవడానికి సిద్ధమవుతున్నామని అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చోరవతో ధర్మపురి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు. నియోజకవర్గంలో విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి రూ. 4.60 కోట్లతో 11 కేవీ లైన్ సమస్యకు మంత్రి గారు పరిష్కారం చూపించారని అన్నారు. ప్రతి కుల సంఘానికి భవనాలు ఉండాలని రూ. రెండు కోట్లు మంత్రి అడ్లూరి నిధులు కేటాయించారని, ధర్మపురి పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.పవిత్ర గోదావరి నది కలుషితం కాకుండా ఉండాలని భావించిన మంత్రి ప్రభుత్వాన్ని ఒప్పించి సీవరేజ్ ప్లాంట్ నిర్మాణానికి రూ.7 కోట్లు కేటాయించారని, నియోజకవర్గంలోని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా 3500 ఇళ్ల నిర్మాణాలను చేపట్టినట్లు వారు గుర్తు చేశారు.ధర్మపురి ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా పనిచేయడంలో కొప్పుల ఈశ్వర్ విఫలం కావడంతోనే మార్పు కోరిన ధర్మపురి నియోజకవర్గ ప్రజలు 2023లో జరిగిన ఎన్నికల్లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని గెలిపించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వృధా చేయకుండా నిత్యం ప్రజల మధ్యలో ఉంటు నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి లక్ష్మణ్ కుమార్ కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంత్రి అడ్లూరి పనితీరుకు నిదర్శనం ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు 70% స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని, మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి పట్టణంలో 15 స్థానాలకు 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తుందని గుర్తు చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో బీఆర్ఎస్ పార్టీ ధర్మపురిలో ఉనికి కోల్పోతుందని మంత్రి అడ్లూరిపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గంలో కొప్పుల ఈశ్వర్ 10 ఏళ్ల పరిపాలన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రెండేళ్ల పరిపాలనపై చర్చకు సిద్ధమని అన్నారు. ఈసమావేశంలో నాగారం సర్పంచ్ చిలుముల లక్ష్మణ్, ధర్మపురి మండల పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపురిశెట్టి రాజేష్, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, సుముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు కౌన్సిలర్ తూం మధు భరోసా



**వేములవాడ, ఏప్రిల్ 12: నేటి మన దేశమ్ ప్రతినిధి**పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు గాయపడిన ఘటన కలకలం రేపింది. ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో వావిలాల నవీన్, ఆయన భార్య, నాలుగేళ్ల కుమారుడు నెహన్య గాయపడ్డారు.ఈ ప్రమాదంలో నవీన్‌కు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, చిన్నారి నెహన్యకు తలకు గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. చిన్నారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఘటన విషయం తెలిసిన వెంటనే 14వ వార్డు కౌన్సిలర్ తూం మధు స్పందించి ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాకుండా తనవంతుగా రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు.ప్రజల సమస్యల్లో ముందుండే నాయకుడిగా తూం మధు వ్యవహరించడాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. కష్టసమయంలో బాధితులకు అండగా నిలిచిన ఆయన మానవత్వాన్ని కొనియాడుతున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ జయభేరి




**కరీంనగర్, ఏప్రిల్ 12: నేటి మన దేశమ్ ప్రతినిధి** రాష్ట్రంలో విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలు అత్యుత్తమ ప్రతిభ కనబరచాయి. అన్ని విభాగాల్లో విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి సంస్థ ఖ్యాతిని చాటారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీలో విభాగంలో కె. పల్లవి, జి. హైంథవి, డి. ప్రణవి, ఎస్. ఐశ్వర్యలు తలో 996 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. 15 మంది విద్యార్థులు 995కు పైగా, 202 మంది 990కు పైగా మార్కులు సాధించడం విశేషం. బైపీసీలో విభాగంలో అర్. వైష్ణవి, కె. హారిక, నభిలా తాహ్రేన్, ఎస్. బ్రహ్మణి 995 మార్కులతో రాణించారు. 37 మంది 990కు పైగా మార్కులు సాధించారు. ఏంఈసీలో విభాగంలో కె. మానస 988 మార్కులు, సీఈసీలో పి. బావోజ్ఞ 987 మార్కులు సాధించారు.జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో విభాగంలో డి. వినిష, జి. అక్షరలు 469 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానంలో నిలిచారు. 61 మంది 468కు పైగా, 176 మంది 467కు పైగా మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్. జాగృతి, ఏ. హాస్విత, ఖాన్సా అలియా, జి. కావ్యశ్రీలు 439 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు.ఎంఈసీలో ఎం మహాలక్ష్మి 493, సీఈసీలో వి ధీక్షిత, అనామ్ మహ్రూజ్ 494 మార్కులు సాధించారు.నాణ్యమైన బోధన, పటిష్ట ప్రణాళిక, విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని అల్ఫోర్స్ చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఐఐటీ మెయిన్ ఫలితాల్లోనూ విద్యార్థులు రాణించారని, రాబోయే నీట్, ఎమ్సెట్ పరీక్షల్లోనూ మంచి ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను యాజమాన్యం అభినందించింది.

# సంగారెడ్డి బైపాస్ రోడ్ లో 5 చోట్ల జంక్షన్ లు ఏర్పాటు

**జంక్షన్ లు ఆకర్షణీయంగా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చి దిద్దండి**

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్)** సంగారెడ్డి పట్టణం లోని బైపాస్ రోడ్ విస్తరణ పనులు వేగవంతం అవుతున్నాయి. రూ. 13 కోట్లతో చేపడుతున్న ఈ బై పాస్ రోడ్ లో ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో ఐబి గెస్ట్ హౌస్ మొదలుకుని బసవేశ్వర చౌక్ వరకు ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు కానున్నాయి. హెచ్ఎండిఏ అధికారులతో కలిసి జంక్షన్ లు ఏర్పాటయ్యే ఐబి చౌరస్తా ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ చౌరస్తా ను పరిశీలించారు. జంక్షన్ లు ఏవిధంగా ఏర్పాటు చేయాలి, జంక్షన్ ల లో సుందరీకరణ పనులు చేయాలని, జంక్షన్ ల ను ఆకర్షణీయం గా తీర్చిదిద్దాలని హెచ్ఎండిఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచెలా జంక్షన్ ల డిజైన్ లు ఉండాలని కన్సల్టెన్సీ ప్రతినిధుల ను ఆదేశించారు. జంక్షన్ లు ఏర్పాటు విషయం లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా చూడాలని హెచ్ఎండిఏ అధికారులకు సూచించారు. రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని, సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి కావాలని అధికారులకు జగ్గారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ , హెచ్ఎండిఏ ఇంజనీర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి



**మాధవధార, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** వ్యాపారుల మోసాల పట్ల వినియోగ దారులు అప్రమత్తంగా ఉండాలని వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఎస్.రామానుజ స్వామి చెప్పారు. మురళీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటించకుండా పలు సంస్థలు, వాపార వర్గాలు ప్రజల నుంచి అక్రమంగా అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తూ సొమ్ము చేసు కుంటున్నాయని తెలిపారు. తమ సంస్థ ప్రారంభించినప్పటి నుంచి వినియోగదారుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఏ వస్తువు కొన్నా బిల్లు తీసుకోకపోవడం వ్యాపారాలకు అనుకూలంగా మారిందన్నారు. బిల్లు ఇవ్వకపోతే ఆయా వ్యాపార సంస్థలు ప్రభుత్వానికి జిఎస్‌టి ఎగ్గొట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, దీనిపై ప్రజలను చైతన్యం చేసేందుకు ఎన్నో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు.

పలువురు వినియోగదారులకు న్యాయ సహాయం చేసినట్లు వెల్లడించారు. సేవా రంగంలో మంచి గుర్తింపు పొందిన తమ సంస్థ ఎపి వైస్ చైర్మన్ డాక్టర్ గారా సత్యనారాయణ గోవాలో డాక్టరేట్ తీసుకోవడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గారా సత్యనారాయణ, సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ మార్టిన్ ఫేరీరా, సౌత్ ఇండియన్ వైస్ చైర్మన్ డాక్టర్ రజనీకాంత్, సౌత్ ఇండియా ఆర్గనైజేషన్ సెక్రటరీ డి.దేముడు, అనకాపల్లి జిల్లా చైర్మన్ డాక్టర్ శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హోమియోతో సంపూర్ణ ఆరోగ్యం

**- ఆయుష్ అధికారి ఉత్తమ్‌రాజ్ రాణా**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, దీర్ఘకాలంగా బాధించే మొండి వ్యాధులను సైతం హోమియోపతి వైద్యంతో సమూలంగా నయం చేయవచ్చని జిల్లా ఆయుష్ వైద్యాధికారి ఉత్తమ్‌రాజ్ రాణా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ హోమియో వైద్యశాల, పొన్నా డ ఆసుపత్రిలో హోమియోపతి పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఉత్తమ్‌రాజ్ మాట్లా డుతూ.. జిల్లాలో 16 ప్రభుత్వ హోమియో వైద్యశాలల ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. తొలుత హానిమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో మురళీధర్, సిబ్బంది చంద్ర శేఖరరావు, రామకృష్ణ, రోజ్‌మేరీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నైట్ ఫుడ్ కోర్టు కార్మికుల భిక్షాటన



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 17 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్న నైట్ ఫుడ్ కోర్టు కార్మికులు శుక్రవారం భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంట్రల్ పార్క్ వద్ద తిరిగి నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలంటూ జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు భిక్షాటన చేపట్టారు. పది రోజుల్లో నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తామని జివిఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ రాతపూర్వకంగా హామీ ఇచ్చి ఏడు నెలలు కావస్తున్నా నెరవేర లేదన్నారు. ఉపాధి లేక ఆకలితో ఉంటూ, ఇంటి అద్దెలు చెల్లించలేక, పిల్లలను చదివిం చుకోలేక, వైద్యం చేయించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. సుప్రీం కోర్టు తీర్పును సైతం అధికారులు ధిక్కరిస్తున్నారన్నారు.

కార్యక్రమంలో విశాఖ జిల్లా తోపుడుబండ్లు, చిల్లర వర్తకుల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి అంగుడి సింహాచలం, కె.శ్రీకాంత్, దుంగ శ్రీను, లలిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి



**పాలకొండ, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** పీలేరుకు చెందిన న్యాయవాది పూజారి ఎల్లప్పను దుండగులు అతి దారు ణంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మునిస్వామి, ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి అల్లన శివాదాస్, ఎన్ని ప్రకాష్, మరిచర్ల జగన్మోహనరావు, మాట్లా డుతూ దేశంలో రోజురోజుకూ న్యాయవాదు లపై భౌతికదాడులు పెరగడం ప్రజా స్వామ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై కక్షలు పెంచుకుని హత్యలకు పాల్పడడం దారుణమన్నారు. తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి న్యాయ వాదుల రక్షణ చట్టాన్ని తెచ్చినట్లుగానే ఆంధ్ర ప్రదేశ్‌లోనూ రాబోయే క్యాబినెట్ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుని చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఉత్తరవల్లి మురళీమోహన రావు, కృష్ణారావు, శామ్యూల్, గాంధీ, కనపక సూర్యప్రకాష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# గిరిజనోత్పతులకు మద్దతు ధర కల్పించాలి

**- ఉపాధి హామీ నిర్వీర్యం కాకుండా చూడాలి - గృహనిర్మాణాలు చేపట్టాలి - గిరిజనులు ర్యాలీ, ఐటిడిఎ వద్ద ధర్నా**




**మన్యం జిల్లా (విజయనగరం) ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** మారుమూల గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి వందలాదిమంది గిరిజనులు భారీ ర్యాలీగా ఐటిడిఎకు చేరుకొని ప్రధాన గేటు వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కె.రామస్వామి, సహాయ కార్యదర్శి కె.సీతారాం, సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి మాట్లాడారు. చింతపండు, జీడి పిక్కల మద్దతు ధర పెంచాలని డిమాండ్ చేశారు. జీడిపిక్కలు కిలో రూ.200కి కొనుగోలు చేయాలని, చింతపండు కిలో వంద రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అటవీ ఉత్పత్తులను జిసిసి కొనుగోలు చేయాలని, దళారీల నుంచి గిరిజన రైతులను కాపాడాలని కోరారు. అకాల వర్షాల కారణంగా జీడి పంట నష్టానికి గురైనందున పంట నష్టానికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో గల 8 మండలాల్లో 68వేల ఎకరాల్లో జీడి రైతులు పండించే పరిస్థితి ఉందని కాబట్టి ఇప్పటికైనా అకాల వర్షాల నష్టపోయిన జీడి పంటను అధికారులు పరిశీలించాలని కోరారు.

గిరిజన గ్రామాల్లో ఉపాధి కూలీలు పని చేసే చోట పేస్ యాప్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని, పనిచేసే చోట మౌలిక వసతులు కల్పించాలని, జలజీవన్ మిషన్ పనులు పూర్తిచేసి గిరిజన గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, అన్ని గిరిజన గ్రామాలకు డోలిమోతలు లేకున్నా రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పిఎం జన్మాన్ గృహ నిర్మాణం కింద రూ.5లక్షలు ఇల్లు కట్టుకున్న గిరిజన రైతులకు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కుక్కిడి పంచాయితీ సర్పంచ్ చామంతి, కోరంగి ప్రకాశరావు, గిరిజన సంఘం నాయకులు హెచ్.బలరాం, ప్రకాశరావు, ఆడిట్ శంకర్రావు, సన్యాసిరావు లక్ష్మణరావు, మధు, రామారావు, బాబురావు, సుందర్ రావు, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# నేలరాలిన మామిడి

**- వడగళ్ల దెబ్బతో తీవ్ర నష్టం - లబోదిబోమంటున్న రైతులు**



**విజయనగరం, ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్) :** జిల్లాలో అకాల వర్షాలు మామిడి రైతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షాలతో పాటు వీస్తున్న ఈదురుగాలులకు మామిడిపంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాల్లో నాలుగు రోజుల క్రితం కురిసిన వడగళ్ల వర్షం, ఈదురుగాలులకు మామిడి కాయలు రాలిపోయి రైతులు నష్టాలకు గురయ్యారు. ఈనెల 6న తెర్లాం, బాడంగి మండలాల్లో గాలివానకు 50 ఎకరాల్లో పంట నష్టం ఏర్పడగా, 7న రామభద్రపురం మండలంలో కురిసిన గాలివానకు 20 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. గురువారం విజయనగరం మండ లం పరిధిలో 38 ఎకరాల్లో మామిడిపంట నేలరాలింది. ఈ లెక్కన చూసుకుంటే జిల్లా వ్యాప్తంగా 108 ఎకరాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. పంట చివరి దశలో ఇలా నేలకొరడంతో మామిడి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వర్షంతో పాటు వడగళ్ల వాన పడడంతో మామిడి పంటకు తీవ్రనష్టం కలిగిందని మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. విజయనగరం మండలంలోని సారిక, గుండాలపేట, కోరుకొండ, కోరుకొండ పాలెం, జొన్నవలస గ్రామాల్లో ఈ ప్రభావం అధికంగా ఉంది.కలెక్టర్, రసాలు, సువర్ణరేఖ రకం మామిడికాయలు ఎక్కువగా నేలరాలి పోయాయి. అంతేకాకుండా వడగళ్ల వర్షంతో కాయలపై మచ్చలు వచ్చి పురుగుబట్టి మూడు నాలుగు రోజుల్లో కాయ రాలిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో 35,539.37 హెక్టార్లలో మామిడి పంట సాగవుతోంది.. ఇప్పటికే జిల్లాలో పూత వచ్చిన సమయంలో నవంబర్‌లో ముంత తుపాను ప్రభావంతో మామిడి పూత ఆలస్యంగా మొదటి దశలో తక్కువగా వచ్చింది. రెండవ దశలో ఎక్కువ పూత వచ్చినప్పటికీ మంచు ప్రభావంతో ఎక్కువ మొత్తంలో మామిడి పూత మాడిపోయింది. దీంతో 80 శాతం రావలసిన కాయ 40 శాతానికే పరిమితమైంది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా వడగళ్ల దెబ్బకు మామిడికాయలు రాలిపోవడంతో రైతులు లబోదిబో మంటు న్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదు కోవాలని మామిడి రైతులు కోరుతున్నారు.

**వడగళ్లతో తీవ్ర నష్టం వాటిల్లింది**

శుక్రవారం కురిసిన గాలి వర్షానికి మామిడి పంట అధిక మొత్తంలో రాలిపోయింది. వర్షంతో పాటు వడగాళ్లు పడడంతో ఆ ప్రభా వం చెట్టుకున్న కాయపై పడి మచ్చలు ఏర్పడి పురుగు ఏర్పడే ప్రమాదం ఉంది. దీంతో మరింత నష్టం కలుగుతుంది. ఈ ఏడాది కాపు కాయడమే అంతంత మాత్రంగా ఉంది. ఇప్పుడు రాలిపోయిన కాయలే కాకుండా ఇంకా రెండు మూడు రోజుల్లో చెట్టును ఉన్న కాయలు కూడా రాలిపోయే అవకాశం ఉంది.

జగ్గారావు మామిడిరైతు, గుండాలపేట

# జలధార అమల్లో జిల్లాను ఆదర్శంగా నిలపాలి

**కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** జలధార-జలహారతి కార్యక్రమం ద్వారా జలసిరిని పెంచాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో భూగర్భ జల మట్టాన్ని గణనీయంగా పెంచడం, గరిష్ట ఉపరితల నీటితో జలవనరులన్నీ కలకలలాడేలా చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ వంద రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయడం ద్వారా జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరారు. జలవనరులు, డ్వామా, నీటిపారుదల శాఖల అధికారులు, తాహశీల్దార్లు, ఎంపిడిఒలతో కలెక్ట రేట్‌లో శుక్రవారం సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు చేయాల్సిన విధులను కలెక్టర్ నిర్దేశించారు. జలధార-జలహారతి పనుల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. అంచనా విలువ రూ.10లక్షలు లోపు పనులకు ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, పైబడిన పనులను ఇరిగేషన్ ఏఈలు మంజూరు చేస్తారని చెప్పారు. చెరువులు, సాగునీటి కాలువల్లో పూడిక తీయడం, గట్లను బలోపేతం చేయడం, క్యాచ్‌మెంట్ ప్రాంతం నుంచి నీరుపోయే మార్గాలను పునరుద్దరిం చడం, అడ్డంకులను తొలగించడం, భూగర్భ జల మట్టాన్ని పెంచే కట్టడాల నిర్మాణం తదితర పనులను ప్రతిపాదించాలని సూచించారు. చెరువుల్లోకి నీరు పోయే మార్గాల్లో ఉన్న అడ్డంకులను తొలగించడానికి ఎలాంటి చర్యలకైనా వెనుకాడవద్దని తాహసీల్దార్లను ఆదేశించారు. చివరి ఎకరం వరకు సాగు నీరందేలా, ఉపాధిహామీ పథకం ద్వారా తోటపల్లి కాలువలో వెంటనే పూడికతీత పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీనివల్ల సుమారు 2.5 లక్షల మందికి లబ్ధిచేకూరుతుందని చెప్పారు. అలాగే జిల్లాలో ఉన్న 8059 చిన్ననీటి చెరువులతోపాటు, 7,162 పిఆర్ చెరువులన్నిటినీ పూడికతీసి, గట్లను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఏప్రిల్‌లోనే 49 లక్షల మేన్‌డేస్ చేయాలని లక్ష్యంగా నిర్ణయించారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జలధార పనులను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్‌ఒ సిహెచ్ సత్తిబాబు, డ్వామా పీడీ ఎస్.శారదాదేవి, తోటపల్లి ఎస్ఇ స్వర్ణకుమార్, ఇరిగేషన్ ఇఇ వెంకటరమణ, ఆర్‌డిఒ సుధాసాగర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలి**

రీసర్వే పూర్తయిన గ్రామాల్లో వాటన్నింటినీ సరిదిద్ది తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి రెవిన్యూ అధికారులను అదేశించారు. కలెక్టరేట్‌లో క్రవారం సమావేశం నిర్వహించి రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ పై రెవిన్యూ అధికారులతో సమీక్షిం చారు. మే లేదా జూన్ నెలలో జిల్లా లో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం ఉన్నందున ఈ ప్రక్రియ ను సక్రమంగా పూర్తి చేసి సిద్ధం చేయాలని తెలిపారు. రికార్డు లు సరిదిద్దే అవకాశం ప్రభుత్వం కల్పించినందున తప్పులు సరిదిద్ది రికార్డులు శుద్ధికరణ పూర్తి చేయాలన్నారు.

జనవరి నుంచి ఏప్రిల్ 30వరకు గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరిగిందని, మే నెలకు 8 గ్రామాలలో, జూన్ నెలలో 30 గ్రామాలలో పాసు పుస్తకాలు పంపిణీ లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. గతంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో అవసరమైన మ్యుటేషన్ లు, సబ్ డివిజన్, ఫారం 8 జారీ, జాయింట్ ఎల్‌బిఎం సమస్యలు పరిష్కరించి వాటన్నింటినీ సరిదిద్ది తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాల ముద్రణకు పంపించి పంపిణీ పూర్తి చేయా లని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్‌ఒ సిహెచ్ సత్తిబాబు, ఆర్‌డిఒలు, తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

# 23 వరకు 'పోషణ్ పక్వాడా' ఉత్సవాలు




**విజయనగరం, ఏప్రిల్ 12 (నేటి మనదేశమ్) :** జిల్లాలో ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు 8వ ఎడిషన్ 'పోషణ్ పక్వాడా' (పోషణ మాసోత్సవాలు) అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న పిల్లల మేధో వికాసం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై సమాజంలో అవగాహన కల్పించడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఏడాది "జీవితం తొలి ఆరేళ్లలో మెదడు అభివద్ధిని పెంచడం అనే ప్రధాన అంశంపై ఈ కార్యక్రమాలు దృష్టి సారించనున్నాయి. ముఖ్యంగా పిల్లల పోషణ, సంరక్షణలో పురుషుల భాగస్వామ్యాన్ని పెంచడంపై ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పక్షం రోజుల పాటు వివిధ థీమ్‌ల ఆధారంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు 'సుపోషిత్ జనని- స్వస్థ్ శిశు' పేరిట కమ్యూనిటీ మీటింగులు నిర్వహిస్తారని తెలిపారు. తండ్రుల కోసం 'సూపర్ డాడ్' రెసిపీ పోటీలు నిర్వహించి, పిల్లలకు అందించే అనుబంధ ఆహారం తయారీలో వారికి శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ప్యాకెట్ ఫుడ్స్ వల్ల కలిగే అనర్థాలపై "నుక్కడ్ నాటక్" (వీధి నాటకాలు) ద్వారా అవగాహన కల్పిస్తారని వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.

# మహాత్మా జ్యోతిరావ్ పూలేకు ప్రధాని, రాష్ట్రపతి నివాళులు



న్యూఢిల్లీ : సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్‌పూలే 200వ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములు నివాళులర్పించారు. శనివారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీతో కలిసి పార్లమెంటు ప్రాంగణంలోని ప్రేరణా స్థల్ వద్ద మహాత్మా జ్యోతారావ్ పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ నివాళి కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, జెపి నడ్డా, మాజీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌లు పాల్గొన్నారు. కాగా,

ఈ సందర్భంగా 'సమానత్వం, న్యాయం, విద్య అనే ఆదర్శాలకు తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్నాను. ఆయన మహిళలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణలో మార్గదర్శకుడు. అతని కృషి వల్ల, విద్య సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. ఈ సంవత్సరం మనం ఆయన 200వ జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తున్నాము. సామాజిక ప్రగతి సాధనలో ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ఆశిస్తున్నాము' అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అయితే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో ప్రధాని మోడీ మాట్లాడటం గమనార్హం.

# మా చమురు కోసం నౌకల క్యూ : ట్రంప్



వాషింగ్టన్ : హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయటంతో చమురు కోసం అనేక దేశాలు అమెరికాకు వస్తున్నాయని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. చమురు, ఇరాన్‌తో యుద్ధం తదితర అంశాలపై శనివారం ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. అమెరికా చమురు కోసం ఖాళీ చమురు ట్యాంకర్ నౌకలు వరుస కట్టాయని చమురు మార్కెట్ పరిశోధకుడు రోరీ జాన్సన్ చేసిన ట్వీట్‌కు ట్రంప్ స్పందించారు. రష్యా, సౌదీ అరేబియాల వద్ద ఉన్న నిల్వలను కలిపినా అమెరికా వద్ద ఉన్నంత చమురు లేదన్నారు. హోర్ముజ్‌ను ఇరాన్ మూసివేసి చమురు సరఫరాను అడ్డుకున్నా అమెరికా అందుకు ప్రత్యామ్నాయం చూపగలదని చెప్పారు.

# ఆర్టెమిస్ మిషన్ విజయవంతం

- సురక్షితంగా సముద్ర జలాల్లోకి ల్యాండ్ అయిన ఓరియాన్
- సురక్షితంగా వ్యోమగాముల బృందం - చంద్రునిపైకి ప్రయోగాల్లో కీలక అడుగు



వాషింగ్టన్ : దాదాపు అర్ధ శతాబ్ద కాలం తర్వాత చంద్రునికి అత్యంత దగ్గరగా వెళ్ళిన ఆర్టెమిస్ మిషన్ 10రోజుల యాత్ర విజయవంతంగా పూర్తయింది. భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారు జామున 5.37గంటలకు కాలిఫోర్నియా సమీపంలోని పసిఫిక్ మహా సముద్రంలోని శాన్‌డియాగో తీరంలో ఓరియాన్ కాప్స్యూల్ 'ఇంటిగ్రిటీ' సురక్షితంగా ల్యాండ్ అయింది. దీంతో ఓరియాన్ వ్యోమనౌకలో చంద్రుడిని విజయవంతంగా చుట్టేసిన వ్యోమగాములు కమాండర్ రీడ్ వైజ్‌మన్, పైలట్ విక్టర్ గ్రోవర్, మిషన్ స్పెషలిస్ట్‌లు క్రిస్టినా కోచ్, జెరెమి హాన్సెన్‌లతో కూడిన బృందాన్ని నాసా, నేవీ బృందాలు సురక్షితంగా బయటకు తీశాయి. గతంలో మానవులు ఎవరూ వెళ్ళనంత దూరం అంతరిక్షంలోకి వెళ్ళివచ్చిన ఈ నలుగురు వ్యోమ గాములు సురక్షితంగా, ఆరోగ్యంగా వున్నారని నాసా ప్రకటించింది. చంద్రుడిని విజయవంతంగా చుట్టేసి వచ్చిన వీరు మొత్తంగా 11లక్షల కిలో మీటర్లు ప్రయాణించారు. భవిష్యత్తుల్లో చంద్రునిపైకి దిగే దిశగా జరిగే ప్రయోగాలకు ఇదొక కీలకమైన అడుగు కానుంది. గంటకు 40వేల కిలోమీటర్ల వేగంతో ఓరియాన్ తిరిగి భూ కక్ష్యలోకి ప్రవేశించే ప్రక్రియ చాలా ప్రమాదకరమైనది, భూ వాతావరణం లోకి ప్రవేశించే సమయంలో తీవ్రమైన రాపిడులు కారణంగా చెలరేగా అధిక ఉష్ణోగ్రతలు పెచ్చ రిల్లుతాయి. ఓరియాన్ ఉష్ణ కవచం ఆ వేడిమిని విజయవంతంగా తట్టుకుని నిలిచింది. ఆ దశను విజయవంతంగా అధిగమించడంపైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. అయితే ఓరియాన్ విజయ వంతంగా ఆ దశను అధిగమించి పారాచూట్ల సాయంతో సముద్ర జలాల్లో ల్యాండ్ అయింది.

# యుద్ధంతో సాధించలేనివన్నీ డిమాండ్ చేశారు

# అమెరికాపై మండిపడ్డ ఇరాన్



అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ తమ షరతులు అంగీకరించని కారణంగా ఎలాంటి ఒప్పందం కుదరలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అయితే, అమెరికా చేసిన.. అర్థం లేని డిమాండ్లే ఈ చర్చలు విఫలమవడానికి కారణమని ఇరాన్ ఆరోపించింది. యుద్ధంతో సాధించలేని వాటిని వారు ప్రస్తావించారని పేర్కొంది. ప్రజల జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం.. తమ ప్రతినిధి బృందం 21గంటల పాటు చర్చలు జరిపిందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. ఒప్పందం చేసుకునేందుకు.. ఇరాన్ ప్రతినిధులు అన్నిరకాలుగా చొరవ తీసుకున్నట్లు తెలిపింది. కానీ, యూఎస్ అర్థంలేని డిమాండ్లు చర్చల విఫలానికి కారణ మయ్యాయని ఆరోపించింది. యుద్ధంతో సాధించలేని వాటిని అమెరికా చర్చల్లో ప్రతిపాదించిందని ఘనాలోని ఇరాన్ రాయ బార కార్యాలయం పేర్కొంది. తాము వాటన్నింటినీ గట్టిగా తిరస్కరించినట్లు తెలిపింది. హర్మూజ్ జలసంధి మూసే ఉంటుందని స్పష్టం చేసింది. దీంతో చేసేది లేక.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వట్టి చేతులతో వెళ్లిపోయారని వ్యాఖ్యానించింది. పరువు నిలుపుకోవడానికి వారికి మరో మార్గం ఏదీ మిగల్లేదని ఎద్దేవా చేసింది. ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ మాట్లాడుతూ..

ఇరుదేశాల మధ్య అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. కానీ, రెండు కీలక విషయాలాపై విభేదాలు రావడంతో ఒప్పందం కుదరలేదన్నారు. ఆ రెండు విషయాలు ఏంటనేది ఆయన స్పష్టం చేయలేదు. అయితే, హర్మూజ్ జలసంధి, ఇరాన్ అణుహక్కులపై నెలకొన్న ప్రతిష్ఠంభన కారణంగానే ఇవి విఫలమైనట్లు ఆ దేశ మీడియా పేర్కొంది.

# 'హర్మూజ్' దాటిన అమెరికా యుద్ధనౌకలు?



పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభానికి ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు కొనసాగిస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికాకు చెందిన రెండు యుద్ధనౌకలు హర్మూజ్ జలసంధిని దాటినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా మీడియాలో కథనాలు వచ్చాయి. ఒకవేళ ఇదే నిజమైతే.. ఇరాన్‌తోయుద్ధం మొదలైన తర్వాత అమెరికా నౌకలు హర్మూజ్‌ను దాటడం ఇదే తొలిసారి. ఈ జలసంధిని తెరిచే ప్రయత్నం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ప్రకటన చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. హర్మూజ్‌ను తెరిచే ప్రయత్నం చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. చైనా, జపాన్, ఫ్రాన్స్ వంటి దేశాలకు సాయం చేస్తున్నామన్నారు. స్వతహాగా ఈ పనిచేసే ధైర్యం ఆయా దేశాలకు లేదని విమర్శించారు. అత్యంత కీలకమైన ఈ జలసంధిలో ఇరాన్ అమర్చిన మందుపాతరలతో (సీమైన్స్) ముప్పు ఉందన్నారు. అయినప్పటికీ, ఈ యుద్ధంలో ఇరాన్ భారీగా నష్టపోతోందని ఉద్ఘాటించారు. మరోవైపు, హర్మూజ్‌ని అమెరికా యుద్ధ నౌకలు దాటినట్లు వస్తున్న వార్తలపై ఇరాన్ మీడియా స్పందించింది.

## ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయి : నెతన్యాహు



అలెప్పో: ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు. ఇంకా చేయాల్సింది చాలా ఉందని నెతన్యాహు ఒక వీడియో సందేశంలో తెలిపారు. ప్రత్యక్ష శాంతి చర్చలు ప్రారంభించేందుకు లెబనాన్ ఇటీవలి వారాల్లో వివిధ పక్షాలతో సంప్రదింపులు జరిపిందని కూడా నెతన్యాహు వెల్లడించారు. పోరాటం ఇంకా ముగియలేదని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. "వారు మమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేయాలనుకున్నారు, ఇప్పుడు మేము వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాము," అని ఇరాన్ మరియు దాని మిత్రదేశాల ప్రకటనలను ఉద్దేశిస్తూ నెతన్యాహు వ్యాఖ్యానించారు. ఇరాన్ వద్ద ఉన్న సుసంపన్నం చేసిన యురేనియంను తొలగించాలని కూడా నెతన్యాహు డిమాండ్ చేశారు. చర్చలకు ముందస్తు షరతుగా హిజ్బుల్లాను నిరాయుధపరచాలని, ఈ ఒప్పందం తర తరాలుగా నిలిచి ఉండే నిజమైన శాంతి ఒప్పందంగా ఉండాలని డిమాండ్ చేశారు.

# ధనిక, పేద దేశాల మధ్య పెరుగుతున్న అంతరం

- ఇరాన్ యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చీకట్లోకి
- ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి



న్యూయార్క్ : ధనిక, పేద దేశాల మధ్య అంతరం మరింతగా పెరుగుపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. గత సంవత్సరం అనేక దేశాలు అంగీకరించిన తీర్మానాలు అమలుకాలేదని, ముఖ్యంగా ప్రధాన ప్రపంచ ఆర్థిక సంస్థలను సంస్కరించడం, బలోపేతం వంటివి నెరవేరని వాగ్దానాలుగా మిగిలిపోయాయని ఈ నివేదిక పేర్కొంది. న్యూయార్క్‌లోని యుఎన్ కార్యాలయంలో శనివారం ఆ మేరకు రూపొందించిన నివేదికను విడుదల చేశారు. గత జూన్‌లో స్పెయిన్‌లోని సెవిల్లేలో ఆమోదించిన 2030 నాటికి ఐక్యరాజ్యసమితి అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి, అంతరాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన ప్రణాళికను అంచనా వేస్తూ ఈ నివేదిక విడుదల చేశారు. ట్రంప్ విధించిన సుంకాలు అభివృద్ధి చెందుతున్న దేశాలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని నివేదిక పేర్కొంది. ప్రపంచంలోని అత్యంత పేద దేశాల నుండి ఎగుమతులపై సగటు సుంకాలు 2025లో 9 శాతం నుండి 28 శాతంకి పెరిగాయని, చైనా మినహా అభివృద్ధి చెందుతున్న దేశాలకు, సగటు సుంకాలు 2శాతం నుండి 19శాతంకి పెరిగాయని నివేదిక తెలిపింది. నివేదిక విడుదల సందర్భంగా ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల అండర్ సెక్రటరీ జనరల్ లీ జున్‌హువా మాట్లాడుతూ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు నిధులు ఆకర్షించడంలో ఎదురయ్యే ఇబ్బందులను మరింత పెంచుతున్నాయని తెలిపారు. "ఇది అంతర్జాతీయ సహకారానికి అత్యంత ప్రమాదకరమైన సమయం, ఎందుకంటే భౌగోళిక రాజకీయ, ఆర్థిక సంబంధాలు, ఆర్థిక విధానాలను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి" అని ఆయన అన్నారు. ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా మాట్లాడుతూ, ఇరాన్ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత చీకటిమయం చేసిందన్నారు. 2025లో 25 పేద దేశాలకు ధనిక దేశాలు అందించే సహాయాన్ని తగ్గించాయని, 2024 నుండి మొత్తం 23 శాతం క్షీణతకు దారితీసిందని, ఇది రికార్డు స్థాయిలో అతిపెద్ద తగ్గింపు అని లీ జున్‌హువా చెప్పారు. ముఖ్యంగా అమెరికా 59 శాతం నిధులను నిలిపేసిందని తెలిపారు. అయితే 2026లో 5.8 శాతం అదనంగా తగ్గిపోయిందని నివేదిక వెల్లడించింది..

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ మాట్లాడుతూ ఐఎంఎఫ్ ధనిక దేశాలకు ప్రయోజనం చేకూర్చిందని, పేద దేశాలకు కాదని, ప్రపంచ బ్యాంక్ తన లక్ష్యంలో విఫలమైందని, ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి సమయంలో డజన్ల కొద్దీ దేశాలను తీవ్ర రుణభారంలో ముంచెత్తిందన్నారు. ఆర్థిక సంస్థలు నిర్ణయం తీసుకోవడంలో అమెరికా, దాని యూరో పియన్ మిత్రదేశాలు ఆధిపత్యం చెలాయించాయని, దాంతో అభివృద్ధి చెందుతున్న దేశాలు నిరాశ చెందాయని తెలిపారు.

# ఇరాన్ ఆస్తుల విడుదలకు అంగీకారం?

- ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు
- లెబనాన్ విషయంలో అస్పష్టత



ఇస్లామాబాద్ : అమెరికా-ఇరాన్‌ల మధ్య పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన తొలిదశ చర్చలు ముగిశాయి. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ చర్చల ప్రక్రియ రాత్రి పది గంటల వరకు కొనసాగింది. ఉదయం నుండి దఫాల వారీగా ఈ చర్చలు జరిగాయి. రాత్రి భోజనం తరువాత కూడా చర్చలు కొనసాగుతాయని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, భోజనం తరువాత ఉదయం నుండి ఏకాభిప్రాయానికి వచ్చిన అంశాల వివరాలకు సంబంధించిన సమాచార పత్రాలను ఇరు దేశాల బృందాలు పరస్పరం మార్చుకుని, చర్చల ప్రకియను ముగించాయి. ఉదయం వేరువేరు గదుల్లో ఉండి పాకిస్తాన్ అధికారుల మధ్య వర్తిత్వంతో చర్చలను జరిపిన ఇరు దేశాల బృందాలు మధ్యాహ్నం నుండి ముఖాముఖి సమావేశమయ్యాయి. ఇలా ఉన్నతస్థాయిలో అమెరికా-ఇరాన్‌ల మధ్య ముఖాముఖీ చర్చలు జరగడం 1979 ఇస్లామిక్ విప్లవం తరువాత ఇదే మొదటిసారి! విశ్వసనీయ వర్గాలను ఉటంటకిస్తూ ఈ చర్చల్లో కొంత పురోగతి ఉన్నట్లు 'అల్‌జజీర' వార్తా సంస్థ తెలిపింది. ఖతార్‌తో పాటు వివిధ ఇతర దేశాల్లో స్థంభింపచేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించినట్లు చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు తెలిపారని సంస్థ పేర్కొంది. ఒక్క ఖతార్‌లోనే దాదాపు 55 వేల కోట్ల రూపాయల ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించినట్లు సమాచారం. వివిధ ఇతర దేశాల్లో కూడా చమురు విక్రయాల ద్వారా లభించిన మొత్తం అమెరికా ఆంక్షల కారణంగా స్తంభించిపోయి ఉంది. ఇప్పుడు ఆ మొత్తాన్ని విడుదల చేయడానికి అంగీక రించినట్లు చెబుతున్నారు. అరుతే, అమెరికా నుండి ఎటువంటి ప్రకటన రాలేదు. అదే సమయంలో చర్చల వివరాలను, సాధించిన ఫలితాలను రాత్రి 12 గంటల వరకు కూడా ప్రకటించలేదు. అదే సమయంలో లెబనాన్‌పై కాల్పుల విరమణకు చర్చల్లో ఇరాన్ పట్టుబట్టినప్పటికీ అమెరికా స్పందన, దానిపై ఇరాన్ వైఖరి ఏమిటన్నది తెలియరాలేదు. మరోవైపు చర్చలు జరుగుతున్న సమయంలో కూడా ఇజ్రాయల్ లెబనాన్‌పైకాల్పులు కొనసాగించింది.

# దగ్గుమందు సిరప్‌ల నిషేధం..

# ఐదేళ్లలోపు వినియోగం వద్దు



చిన్న పిల్లలకు వాడే దగ్గు మందులపై కఠిన నిబంధనలు తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది. రెండేళ్ల లోపు పిల్లలకు దగ్గు మందుల్లో సిరప్‌లను ప్రిస్క్రిప్షన్‌లో రాయకుండా నిషేధం విధించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతిపాదిస్తోంది. ఐదేళ్లలోపు పిల్లలకూ వాడకుండా నిరోధించే చర్యలు చేపట్టాలని యోచిస్తున్నట్లు ఓ ఆంగ్ల వార్తా సంస్థ పేర్కొంది. ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్ (ఐపీసీ) విడుదల చేసిన నేషనల్ ఫార్ములరీ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎఫ్‌ఐ) 2026 ముసాయిదాలో భాగంగా ఈ చర్యలు చేపట్టే వీలుంది. గతేడాది నాసిరకం దగ్గుమందు సిరప్‌ల కారణంగా పలువురు మరణించిన, నేపథ్యంలో వీటిని ప్రిస్క్రైబ్ చేసే నిబంధనలను సవరించే అవకాశం ఉంది. రెండేళ్ల లోపు పిల్లలకు దగ్గు, జలుబు మందులను సిరప్ రూపంలో ప్రిస్క్రైబ్ లేదా పంపిణీ చేయరాదని ప్రతిపాదిస్తున్నారు. అయిదేళ్లలోపు పిల్లలకు కూడా అత్యంత జాగ్రత్తగా, క్లినికల్ మదింపు చేయకుండా వీటిని సిఫారసు చేయరాదు. దగ్గు నివారణకు ఉపయోగపడే లిక్విడ్ ఓరల్ ఫార్ములేషన్స్‌లో డైఇథిలీన్ గ్లైకాల్(డీఈజీ), ఇథిలీన్ గ్లైకాల్(ఈజీ) వంటి హానికర పారిశ్రామిక రసాయనాలు ఉన్నట్లు తేలడంతో, సిరప్‌ల తయారీలో నిబంధనలను కఠినతరం చేసే దిశగా ఐపీసీ అడుగులేస్తోంది.

ఫార్మా కంపెనీల బాధ్యత ఇదీ.. : దగ్గుమందుల్లో మలినాలు రాకుండా తయారీదార్లు ఫార్మాకోపియల్ గ్రేడ్ సాల్వెంట్లనే వినియోగించాలి. రిజిస్టర్డ్ లేబొరేటరీల్లో ముడిపదార్థాలు, తుది ఉత్పత్తులను బ్యాచ్‌ల వారీగా పరీక్షలు జరిపి, సవివర రికార్డులను నిర్వహించాలి. ఇండియన్ డ్రగ్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ వంటి పరిశ్రమ సంఘాలు ఈ ముసాయిదాను సమీక్షించి, తమ స్పందన తెలుపుతాయి.

నిపుణులు ఏమంటున్నారంటే..

దగ్గుమందుగా వినియోగిస్తున్న సిరప్‌ల వల్ల చిన్న పిల్లల్లో పరిమిత థెరప్యూటిక్ ప్రయోజనమే ఉంటుందని నిపుణులు అంటున్నారు. దగ్గు అనేది ఒక సహజమైన రక్షణ ప్రతిచర్య అని.. ఈ లక్షణాలను అణచివేయడం కంటే, అందుకు కారణాలపై దృష్టిసారించడం మంచిదని వైద్యులు అంటున్నారు. సిరప్‌లకు బదులుగా హైడ్రేషన్, సెలైన్ డ్రాప్స్, తేనె (ఏడాది వయసుపైన పిల్లలకు) వంటివి సిఫారసు చేయొచ్చని అంటున్నారు.

# వాషింగ్టన్‌లో భారీ విజయతోరణం



వాషింగ్టన్: అమెరికా రాజధాని నగరం వాషింగ్టన్ డీసీలో భారీ విజయ తోరణాన్ని నిర్మించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించిన ప్రణాళికను అమెరికా ప్రభుత్వానికి చెందిన యూఎస్ కమిషన్ ఆన్ ఫైన్ ఆర్ట్స్ శుక్రవారం విడుదల చేసింది. అమెరికా స్వాతంత్ర్యం పొంది 250 ఏళ్లవుతున్న సందర్భంగా ఈ భారీ నిర్మాణాన్ని తలపెట్టారు. తోరణంపై న్యూయార్క్‌లోని స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ చేతిలో ఉన్నట్లుగా కాగడా, కిరీటంతో కూడిన 250 అడుగుల (76.2 మీటర్లు) ఎత్తైన రెక్కల విగ్రహాన్ని వాషింగ్టన్ డీసీలో నిర్మిస్తారు. దీనికి ఇరువైపులా రెండు గద్దలు, నాలుగు సింహాల విగ్రహాలు ఉంటాయి. అన్ని విగ్రహాలకు బంగారు పూత వేస్తారు. ఈ తోరణం తూర్పు భాగంలో లింకన్ మెమోరియల్, పశ్చిమ భాగంలో ఆర్లింగ్టన్ జాతీయ శ్మశానవాటిక ఉంటాయి. కొత్త నిర్మాణం పూర్తయితే 99 అడుగుల (30.2 మీటర్లు) ఎత్తులో ఉన్న లింకన్ మెమోరియల్ దీనికన్నా చిన్నదిగా కనిపిస్తుంది.

# ప్రభుత్వ సర్వే పేరుతో ఇండ్లలోనికి వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల, ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**::జనాభా లెక్కలు, ప్రభుత్వ సర్వే పేరుతో ఇండ్లలోనికి వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం ప్రారంభించని జనాభా లెక్కలు పాపులేషన్ సెన్సెస్ నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ సర్వేలు నిర్వహిస్తున్నామని చెప్పి ఇళ్లకు వెళ్లి చోరీకి పాల్పడం జరిగిందని ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇళ్లలోకి ప్రవేశించే వ్యక్తులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిజమైన ప్రభుత్వ సిబ్బంది ఎప్పుడూ అధికారిక గుర్తింపు కార్డులు, నియామక పత్రాలు కలిగి ఉంటారని, వాటిని చూపించకుండా ఎవరినీ ఇంట్లోకి అనుమతించకూడదన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పట్టణ పరిసరాల్లో ఒంటరిగా నివసించే వృద్ధులు, మహిళలు ఎక్కువగా లక్ష్యంగా మారే అవకాశం ఉన్నందున కుటుంబ సభ్యులు వారికి ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, ప్రభుత్వం తరఫున ఎలాంటి సర్వేలు నిర్వహించినా, ముందుగా సంబంధిత శాఖలు ప్రజలకు సమాచారం అందిస్తాయని, అటువంటి అధికారిక ప్రకటనలు లేకుండా వచ్చే వ్యక్తులపై అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎలాంటి జనాభా లెక్కలు లేదా ఇలాంటి ఇంటింటికి వెళ్లే అధికారిక కార్యక్రమాన్ని ప్రారంభించలేదు. అందువల్ల ఈ పేరుతో ఎవరైనా మీ ఇంటికి వచ్చినట్లయితే వెంటనే అనుమానించాలి. ప్రభుత్వ అధికారులుగా చెప్పుకునే వ్యక్తులు తప్పనిసరిగా అధికారిక గుర్తింపు కార్డు (ఐడి కార్డ్) చూపించాలి. సరైన ధృవీకరణ లేకుండా ఎవరినీ ఇంట్లోకి అనుమతించరాదు. అనుమానాస్పద వ్యక్తులు మీ ఇంటికి వచ్చినప్పుడు, వారితో ఒంటరిగా మాట్లాడకుండా పొరుగువారిని సమాచారం ఇవ్వడం లేదా కుటుంబ సభ్యులను సంప్రదించడం మంచిది. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరం లేకుండా తలుపులు తెరవకుండా, అపరిచితులను లోపలికి అనుమతించకుండా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి. ప్రజల అప్రమత్తతతోనే ఇలాంటి మోసాలు, చోరీలు నివారించవచ్చని, పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఇలాంటి మోసపూరిత చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ తెలిపారు.


# కలెక్టర్ ను సన్మానించిన ప్రముఖవ్యాపారవేత్త



**అదిలాబాద్ ఏప్రిల్ 12 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**::జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని ప్రముఖ వ్యాపార వేత్త, ఆదిలాబాద్ జిన్నింగ్, ప్రెస్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భజరంగ్ లాల్ అగర్వాల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు మర్యాద పూర్వకముగా కలిసి వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా భజరంగ్ లాల్ దేశ జాతీయ భాష అయిన హిందీ భాషకు ఆదిలాబాద్ లో కేవలం ఒకే పాఠశాల కలదని ఇక్కడ అనేక మంది వ్యాపారవేత్తల పిల్లలు అధికముగా హిందీ మాట్లాడే వారే ఎక్కువశాతం ఉన్నారని ప్రభుత్వం నడుపుతున్న పాత నేషనల్ హై వే రామ్ మందిరం ప్రక్కన గల ప్రభుత్వ హిందీ ఉన్నత పాఠశాల నందు ఉన్న వసతులను మెరుగు పరిస్తే ఇంకా సంఖ్య పెరుగుతుందని దీని పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని అవసరం ఉన్న చోట వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులు కూడా తమ వంతు సహకారం అందిస్తారని కోరారు దీనికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా సానుకూలంగా స్పందించడం జరిగింది వీరి వెంట ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నందు హిందీ ప్రచార సభ ద్వారా హిందీ భాష ను విద్యార్థుల చెంతకు తీసుకొని వెళ్ళి మొదటి వ్యక్తి స్వర్గీయ శివరామ్ మాస్టర్ కుమారుడు సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రతీక్ అగర్వాల్ ఉన్నారు.

# తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడికి కామారెడ్డి ఆర్యవైశ్యులు ఘన సన్మానం

**ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు ఎం.భూమేష్**



**కామారెడ్డి ఏప్రిల్ 12.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవలే ఎన్నికైన అమరవాది లక్ష్మీనారాయణ గుప్తాను కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు హైదరాబాదులోని మహాసభ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని కామారెడ్డి నుంచి వచ్చిన వారంతా ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాసభ అధ్యక్షులు కామారెడ్డి ఆర్యవైశ్యులతో మాట్లాడుతూ మనమంతా సమాజాభివృద్ధికి అలాగే మనమంతా ఏకతాటిపై వచ్చి వైశ్యుల అభివృద్ధికి పాటుపడదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కైలాస శ్రీనివాస్ రావు, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్త , శెనిశెట్టి గౌరీశంకర్, కంచర లింగం, శెనిశెట్టి శ్రీనివాస్, దన్నారపు రాజలింగం, కొండ బైరెయ్య, గోవింద్ భాస్కర్ , వలపిశెట్టి లక్ష్మీరాజం, అతిమాముల రమేష్, గజవాడ నాగరాజు, ఉప్పల హరిధర్, ముప్పారపు ఆనంద్, వలపిశెట్టి భాస్కర్ , పెన్సిల్ వారు శ్రీకాంత్ తదితర ఆర్యవైశ్య మిత్రులు పాల్గొన్నారు. అలాగే పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ పట్టణ సంఘం తరపున శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు మరియు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కామారెడ్డి పట్టణంలో 26.04. 2026 ఆదివారం రోజున జరగనున్నాయి. ఆ కార్యక్రమానికి మహాసభ అధ్యక్షుడికి ఆహ్వాన పత్రిక ఇచ్చి కామారెడ్డి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది.

# సమానత్వం మహిళా విద్యకు మార్గదర్శి పూలే

**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**మహిళల విద్య కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే,**

**జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (నేటి మన దేశమ్)** మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు సంగారెడ్డి లో ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న జ్యోతి రావు పూలే విగ్రహానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య లు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం సంగారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలో బిసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంతానం, సంపాదన ముఖ్యం కాదు సమాజమే తనకు ముఖ్యమని మహనీయుడు జ్యోతి రావు పూలే ఈ సమాజం లోని సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నరంటే అందుకు మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషే కారణమని, మహిళ ల విద్య కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళా విద్య కోసం మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషి ని ఈ సమాజం మరువవదన్నారు. వింతతు పునర్వివాహాలు ప్రోత్సహించి ఆనాటి సాంఘిక దురాచారాల కు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. స్వయంగా తన భార్యకు విద్యను అభ్యసించడం తో పాటు మహిళ ల కోసం ప్రత్యేక విద్యాలయం ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, డిఆర్వో పాండు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం..

**ప్రజల మధ్యలో ఉంటాం.. మరో మారు అధికారంలోకి వస్తాం..**

**బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఆఫర్లకు లొంగలేదు..**

**అందుకే నేడు క్యాబినెట్ లో మంత్రిని అయ్యాను..**

**జీవన్ రెడ్డి పై మంత్రి మరో మారు ఫైర్..**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

**జగిత్యాల, ఏప్రిల్ 12(నేటి మన దేశమ్ ప్రతినిధి)**:పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన సంగనభట్ల దినేష్ పదవి ప్రమాణ స్వీకారం, అభినందన సభ జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ గెలిచిన, ఓడిన ప్రజల మధ్యనే ఉంటూ ముందుకు సాగానని అన్నారు. అనేక అవమానాలు ఎదుర్కొంటూ ఎన్నికల్లో ఓటమి చెందిన అధైర్య పడకుండా కాంగ్రెస్ పార్టీ జెండాను నమ్ముకొని ముందుకు సాగినట్లు మంత్రి తెలిపారు. పార్టీలో కమిట్మెంట్ గా పని చేశాను కనుక నేడు క్యాబినెట్ లో పని చేసే అవకాశం దక్కిందని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తనకు అనేక ఆఫర్లు ఇచ్చిందని అయినప్పటికీ ఏలాంటి ఆఫర్లను లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగానని మంత్రి అడ్లూరి అన్నారు. జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు లభిస్తుందని ఎవరు నిరాశ పడవద్దని మంత్రి అన్నారు. రాష్ట్రంలో రేవంత్ పాలన పోవాలి.. మార్పు రావాలని జీవన్ రెడ్డి నినాదం ఎత్తుకున్నారని ఎందుకు మార్పు రావాలని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం అమలు చేస్తున్నందుకు మార్పు రావాలా.. అర్హులకు రేషన్ కార్డు లు అందించినందుకు మార్పు రావాలా..నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినందుకు మార్పు రావాలా.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు మార్పు రావాలా ..అని జీవన్ రెడ్డిని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని రానున్న రోజుల్లో నిత్యం ప్రజల మధ్య ఉంటూ రాష్ట్రంలో మరో మారు అధికారంలోకి వస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2029లో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. కొత్తగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన సంగనభట్ల దినేష్ కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, దుద్దిళ్ల శ్రీను బాబుతో పాటు జగిత్యాల జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



# మహిళా విద్యకు మార్గదర్శి ఫూలే

**విద్యుత్ శాఖ బీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న లిఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి**




**సంగారెడ్డి, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (నేటి మన దేశమ్)** సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జిల్లా ప్రాంతీయ అధ్యక్షుడు మునిపల్లి దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరయ్యారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో మునిపల్లి దత్తాత్రేయ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. జిల్లా కేంద్రంతోపాటు పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని ఆమె పేర్కొన్నారు. నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ సామాజిక సమానత్వాన్ని నెలకొల్పేందుకు, మహిళా విద్యను ప్రోత్సహించేందుకు మహాత్మా పూలే చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఉద్ఘాటించారు. సామాజిక న్యాయం కోసం పోరాడి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడు పూలే అని కొనియాడారు. సమాజాభివృద్ధికి విద్య కీలకమని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు.

# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**రామేశ్వర్ పల్లి మాజీ వి డి సి తక్కల నర్సారెడ్డి**



**కామారెడ్డి, ఏప్రిల్ 12.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని రామేశ్వర్ పల్లి మాజీ విడిసి అధ్యక్షుడు రైతు తక్కల నర్సారెడ్డి కోరారు. కొనుగోలు కేంద్రాలు లేక దళారులను ఆశ్రయించడం వల్ల క్వింటాలకు రూపాయలు 600 వరకు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరాకు 40 క్వింటాళ్ల మొక్కజొన్నలు దిగుబడి వస్తుండగా ప్రభుత్వం వారు 24 క్వింటాలు మాత్రమే కుంటా అంటున్నారు ఇది రైతులందరినీ ఇబ్బంది పెట్టి బాధించే విషయమే ఎందుకంటే మిగతా మిగిలిన 16 క్వింటాళ్లు రైతు దళారులకు అమ్ముకోవాల్సి వస్తుంది. దానివల్ల వారు చాలా నష్టపోవడం జరుగుతుంది రైతులు పండించిన పంట అంతకు గిట్టుబాటు ధర కల్పించాలి కాబట్టి 15 ఏప్రిల్ వరకు మక్కల కొనుగోలు కేంద్రాలు తెరవాలి లేనట్లయితే రైతులంతా రాస్తారోకో ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

**బార్ అసోసియేషన్ కామారెడ్డి అధ్యక్షులు బత్తుల నారాయణ**




**కామారెడ్డి, ఏప్రిల్ 12.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆఫ్ కామారెడ్డిలో అధ్యక్షులు బత్తుల నారాయణ ఆధ్వర్యంలో జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, మానవ హక్కులు మరియు విద్య వ్యాప్తి కోసం సత్యశోధక సమాజం ద్వారా పూలే దంపతులు నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. వితంతు శరణాలయాలను ఏర్పాటు చేసి, అందులో జన్మించిన యశ్వంత్‌ను దత్తత తీసుకున్నారని తెలిపారు. అలాగే 'గులాంగిరి' పుస్తకం ద్వారా మూఢ నమ్మకాలపై నిరంతరం పోరాటం సాగించారని, ఛత్రపతి శివాజీ మహారాజు చరిత్రను వెలుగులోకి తీసుకువచ్చి 'పోవాడ' నాటిక ద్వారా శివాజీ చరిత్రకు ప్రాధాన్యత కల్పించారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జగన్నాథం, సిద్దిరాములు, మాజీ అధ్యక్షులు అతిమాముల శ్రీధర్, నాగభూషణం, ఎన్. శ్రీధర్, పి. విఠల్ రావు, గంగరాజు, అంగరాజ్, రాజశేఖర్, ముధం నవీన్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

